AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 147 | గురువారం 18, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



వివరాలు 2లో..

## హైదరాబాద్‌లో ఆదానీ గ్రూప్
# భారీ పెట్టుబడి

- రూ.12,400 కోట్ల పెట్టుబడిని ప్రకటించిన సంస్థ
- దావోస్ వేదికగా సిఎం సమక్షంలో ఎంవోయూలు



అదానీ గ్రూప్ తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో పలు వ్యాపారాల ద్వారా రూ.12,400 కోట్ల పెట్టుబడిని ప్రకటించినట్లు తెలంగాణ ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. ఈ మేరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడు లపై ఇరువురూ చర్చించి నాలుగు ఎంవోయూలు కుదుర్చుకున్నారు.





## కెసిఆర్‌కే ఎందుకు
# ఓటేయాలి

### పార్లమెంట్ ఎన్నికలపై కెటిఆర్ చర్చ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటు వేయాలో కేటీఆర్ తన సోషల్ మీడియా ఖాతాల్లో మరోసారి ప్రకటించారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ టీమ్ కేసీఆర్‌కు ఎందుకు ఓటు వేయాలి.. అంటూ వినూత్న క్యాంపెయినింగ్‌కు తెర లేపారు. 16, 17వ లోక్‌సభ గణాంకాలను ఓ సారి పరిశీలిస్తే.. బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు తెలంగాణ హక్కులు, ప్రయోజనాల కోసం అవిశ్రాతంగా పని చేశాని అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని విధాలను ప్రశ్నించడం, డిమాండ్ చేయడంలో ఎంత బాగా పని చేశారో తెలుస్తుంది. 2014లో ప్రత్యేక రాష్ట్రం సాధించినప్పుడు తెలంగాణకు ఉన్న ఏకైక గొంతుక టీఆర్ఎస్ మాత్రమేనని గుర్తు చేశారు. 2024లో కూడా లోక్‌సభకు తెలంగాణ నుంచి బీఆర్ఎస్ నుంచే ప్రాతినిధ్యం ఉందన్నారు. నాడు.. నేడు.. ఏనాడైనా.. తెలంగాణ గళం.. తెలంగాణ బలం.. తెలంగాణ దళం.. మనమే..అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.


## గవర్నర్ తమిళసై ఎక్స్ హ్యాక్

### దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**హైదరాబాద్,**

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ట్విట్టర్ (ఎక్స్) అకౌంట్ హ్యాక్‌కు గురైంది. సైబర్ నేరగాళ్లు గవర్నర్ ట్విట్టర్ అకౌంట్‌ను హ్యాక్ చేసినట్లు రాజ్ భవన్ అధికారులు వెల్లడించారు. ఈ మేరకు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న సైబర్ క్రైమ్ పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు. ఇటీవలే దేశంలోని పలువురు ప్రముఖుల ఎక్స్ ఖాతాలు హ్యాక్‌కు గురవుతున్న విషయం తెలిసిందే. ఇటీవలే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా సోషల్ మీడియా అకౌంట్ హ్యాక్ అయ్యింది. గతంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఎక్స్ ఖాతా కూడా హ్యాక్‌కు గురైంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ట్విట్టర్ ఖాతా కూడా హ్యాక్ అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు గవర్నర్ ఎక్స్ ఖాతా హ్యాక్ అవడం తీవ్ర కలకలం రేపుతోంది.






## తెలుగు రాష్ట్రాలకు కొత్తగా 9మంది ఐపిఎస్‌లు

వార్త 2లో



## మోడల్ మున్సిపాలిటీగా నల్లగొండ అభివృద్ధి: కోమటిరెడ్డి

వార్త 2లో

# అక్షిత అక్షరం... ప్రజల పక్షం

## పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

అక్షిత అక్షరం... ప్రజల పక్షంలా పరిడవిల్లుతుందని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం ఖమ్మం క్యాంపు కార్యాలయంలో అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక 2024 క్యాలెండర్ ను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా అక్షిత అక్షర యజ్ఞం సాగిస్తుం దన్నారు. నిజాలను నిర్భయంగా స్వేచ్ఛగా రాస్తూ ప్రజల సమస్యలకు వాస్తవ దర్పణం పడుతుందన్నారు. వివిధ ప్రధాన స్రవంతి కల్గిన పత్రికల్లో విశిష్ట సేవలందించిన అనుభవంతో చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి సారథ్యంలో గత పదిహేనేళ్లుగా అక్షిత అక్షర సమరం మోగిస్తుందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పనిచేస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తమ పరిపాలన సాగుతుందన్నారు. ప్రజల వద్దకు పరిపాలన యంత్రాంగాన్ని పంపించి కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రజలందరికి అందజేసే ప్రక్రియ శరవేగంగా సాగుతుం దన్నారు. కాంగ్రెస్ సర్కార్ అధికార పగ్గాలు చేపట్టిన వెనువెంటనే మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రమంతా ఉచిత ప్రయాణ సదుపాయం, రూ. 10లక్షల విలువైన ఆరోగ్య శ్రీ సదుపాయాలను కల్పించామన్నారు. మిగిలిన పథకాలను కూడా వంద రోజుల్లో చేపట్టేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా పాలన చేపడుతున్నామన్నారు. ప్రభుత్వం చేపట్టే పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు అవసరమైన ప్రచారంతోనే ప్రజలకు అవగాహన కల్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అక్షిత బ్యూరో చీఫ్ షేక్ సయ్యద్ ఖాసీం జర్నలిస్ట్ తిరుపతి రావు మిత్రులు రామ్ నరేష్ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు షేక్ ఇమామ్ బాయ్ కొణిజర్ల మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద మునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.







## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఆలోచన లేదు

వార్త 2లో

# తెలుగు రాష్ట్రాలకు కొత్తగా 9మంది ఐపిఎస్‌లు

### తెలంగాణకు ఆరుగురు..ఎపికి ముగ్గురు కేటాయింపు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

తెలుగు రాష్ట్రాలకు కొత్త ఐపీఎస్ అధికారుల్ని కేటాయిస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 9మంది అధికారులను కేటాయించారు. ఇందులోఆంధ్రప్రదేశ్‌కు ముగ్గురు.. తెలంగాణకు ఆరుగురిని కేటాయించింది. ఈ అధికారులంతా 2022 బ్యాచ్‌కు చెందిన వాళ్లు. తెలంగాణకు అయేషా ఫాతిమా, మంధారే సోహం సునీల్, సాయి కిరణ్, మనన్ భట్, రాహుల్ కాంత్, రుత్విక్ సాయిని కేటాయించారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి అదనంగా ఐపీఎస్ అధికారులను కేటాయించాలని విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆరుగురిని కేటాయించారు. ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన అధికారుల పేర్లపై స్పష్టత రావాల్సి ఉంది.

# మోడల్ మున్సిపాలిటీగా నల్లగొండ అభివృద్ధి: కోమటిరెడ్డి

**నల్లగొండ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని రోడ్లు, భవనాల శాఖ మంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండలో మున్సిపల్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నల్లగొండ నలువైపులా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తామన్నారు. 6 గ్యారంటీలను 100 శాతం అమలు చేస్తామని స్పష్టం చేశారు. క్యాబినెట్‌లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆర్థిక సహాయంతో పాటు తులం బంగారం పై నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. మంత్రి వెంట కలెక్టర్ హరి చందన దాసరి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ, ఆర్డీవో రవి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఆలోచన లేదు

### మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ వెల్లడి

**రాజన్న సిరిసిల్ల, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఆలోచన బీఆర్ఎస్ పార్టీకి లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేయకుంటే ప్రజలే ప్రభుత్వాన్ని కూల్చుతారని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వం కూలబోతుంది అని హెచ్చరిక చేయడం, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి పని చేద్దాం అని మాట్లాడడం విచిత్రంగా ఉందని పేర్కొన్నారు. జిల్లాలోని ఇల్లంతకుంట మండల కేంద్రంలో బుధవారం మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. బండి సంజయ్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే ఆలోచన బీఆర్ఎస్ కు లేదని స్పష్టం చేశారు. 39 మంది ఎమ్మెల్యేలు, శాసనమండలిలో మెజారిటీ సభ్యులతో బీఆర్ఎస్ బలమైన ప్రతిపక్షంగా ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తోందని చెప్పారు. అనవసరంగా బీఆర్ఎస్ పార్టీపై బండి సంజయ్ చేస్తున్న ఆరోపణలు సరికాదని..బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లు ప్రజల ఆశీర్వాదంతో ఎన్నో గొప్ప పనులు చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ పోరాటం తప్పకుండా చేస్తోందన్నారు.

# స్థిరంగా తమ్మినేని ఆరోగ్యం

### సిపిఎం నేత పోతినేని సుదర్శన్ వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోగ్యం స్థిరంగా ఉందని, ఆయన త్వరగా కోలుకొని ప్రజా జీవనంలోకి వస్తారని పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తెలిపారు. తమ్మినేని వీరభద్రం ఆరోగ్యం గురించి వైద్యులతో నేతలు మాట్లాడారు. హైదరాబాద్ ఎఐజి నుండి తమ్మినేని హెల్త్ కండిషన్ గురించి మీడియాతో వివరించారు. తమ్మినేని వీరభద్రం ఆరోగ్యం స్థిరంగా ఉందన్నారు. వైద్యానికి ఆయన స్పందిస్తున్నారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. తక్కువ మెడిసన్స్‌తోనే బిపి నార్మల్ అయ్యిందన్నారు. ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. ఆందోళనగా ఉందని వచ్చే వార్తలను ఎవ్వరూ నమ్మవద్దని చెప్పారు. కార్యకర్తలు కానీ, ప్రజలు కానీ ఎలాంటి ఆందోళన చెందవద్దని చెప్పారు. మెడికేషన్‌కు ఆయన స్పందిస్తున్నారని, బిపి నార్మల్‌గా ఉందని వైద్యులు తమతో తెలియజేశారని అన్నారు. వైద్య బృందం నిరంతరం ఆయనను పర్యవేక్షిస్తుందన్నారు. వెంటిలేషన్‌ను ఎప్పుడు తీయాలనేది సీనియర్ డాక్టర్లు నిర్ణయిస్తారని తెలిపారు. తమ్మినేని ఆరోగ్యం విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని డాక్టర్లు స్పష్టం చేశారని అన్నారు. ప్రజలెవ్వరూ ఆందోళన పడవద్దని చెప్పారు. వీరభద్రం త్వరగా కోలుకొని తిరిగి ప్రజా జీవితంలోకి వస్తారని తెలిపారు.

# టోల్‌ప్లాజాల వద్ద భారీగా రద్దీ

### తిరుగు ప్రయాణాలతో రోడ్లన్నీ కిటకిట

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సంక్రాంతి పండుగ నేపథ్యంలో పల్లెలకు వెళ్లిన ప్రజలు మళ్లీ పట్నం బాట పట్టడంతో రహదారుల్లో రద్దీ ఏర్పడింది. పలు మార్గాల్లో తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పండుగ సెలవులు ముగియడంతో హైదరాబాద్ నగరానికి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌కు వచ్చే రహదారులపై ఉన్న టోల్‌ప్లాజాల వద్ద వాహనాల రద్దీ పెరిగింది. ముఖ్యంగా ఆంధ్రా ప్రాంతం నుండి వేల వాహనాల్లో ప్రజలు హైదరాబాద్ చేరుకుంటున్నారు. దీంతో విజయవాడ–హైదరాబాద్ రహదారిపై ఉన్న టోల్ ప్లాజాల వద్ద వాహనాల రద్దీ భారీగా పెరిగింది. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద హైదరాబాద్ వైపు 10 టోల్ బూత్‌లను అధికారులు ఓపెన్ చేశారు. అదేవిధంగా కేతేపల్లి మండలం కొర్లపాడ్ టోల్ ప్లాజా వద్ద 8 బూత్‌లు ఓపెన్ చేశారు. ఫాస్టాగ్ సిస్టం ద్వారా సెకన్ల వ్యవధిలోనే వాహనాలు టోల్ గేట్ దాటుతున్నాయి. సూర్యాపేట, ఘట్ కేసర్ టోల్ ప్లాజా వద్ద ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు వచ్చే వాహనాల వల్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడిందని పోలీసులు చెబుతున్నారు. ఘట్ కేసర్ టోల్ ప్లాజా వద్ద మొత్తం 12 బూత్?లకుగానూ 6 బూత్?లను హైదరాబాద్ వైపు తెరిచారు. జనగామ, వరంగల్, నిజామాబాద్, సిద్దిపేట్, విజయవాడ, కర్నూల్, ఘట్ కేసర్ టోల్ ప్లాజా మీదుగా వాహనాలు హైదరాబాద్ చేరుకుంటున్నాయి. ట్రాఫిక్ నియంత్రణకు రాచకొండ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అండర్ పాస్‌లు లేని చోట, క్రాసింగ్‌ల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు.

# హైదరాబాద్‌లో ఆదానీ గ్రూప్ భారీ పెట్టుబడి

### రూ.12,400 కోట్ల పెట్టుబడిని ప్రకటించిన సంస్థ

### దావోస్ వేదికగా సిఎం సమక్షంలో ఎంవోయూలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



అదానీ గ్రూప్ తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో పలు వ్యాపారాల ద్వారా రూ.12,400 కోట్ల పెట్టుబడిని ప్రకటించినట్లు తెలంగాణ ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. ఈ మేరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడు లపై ఇరువురూ చర్చించి నాలుగు ఎంవోయూలు కుదుర్చుకున్నారు. అధికారిక ప్రకటన ప్రకారం, హైదరాబాద్‌లో అదానీ గ్రీన్ ఎనర్జీ 1350 మెగావాట్ల రెండు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్‌లను ఏర్పాటు చేయడానికి రూ. 5వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. చందనవెల్లిలో డేటా సెంటర్ క్యాంపస్‌ను ఏర్పాటు చేసేందుకు అదానీకాన్‌ఎక్స్ డేటా సెంటర్ రూ. 5వేలకోట్లు పెట్టుబడి పెట్టనుంది. అంబుజా సిమెంట్స్ లిమిటెడ్ తెలంగాణలో ఏడాదికి 6 మిలియన్ టన్నుల సామర్థ్యంతో సిమెంట్ గ్రైండింగ్ యూనిట్‌లో రూ.14వందల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తెలంగాణలోని హైదరాబాద్‌లోని అదానీ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పార్క్‌లోని కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, క్షిపణి అభివృద్ధి, తయారీ కేంద్రాలలో అదానీ గ్రూప్ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులకు అవసరమైన సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు, సహాయాన్ని అందజేస్తుందని గౌతమ్ అదానీకి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఏరో స్పేస్ పార్కుతో పాటు డేటా సెంటర్ ప్రాజెక్టు నెలకొల్పేందుకు అదానీ గ్రూప్ సీఎం రేవంత్‌తో చర్చలు జరిపింది. వీటికి సంబంధించిన పురోగతితో పాటు కొత్త ప్రాజెక్టుల స్థాపనపై సమావేశంలో చర్చించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో సీఎం రేవంత్‌తో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ సమావేశమయ్యారు. తెలంగాణలో పెట్టుబడులపై చర్చించారు. రాష్ట్రంలో 12వేల 400 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించినట్లు సమాచారం. సిఎం వెంట మంత్రి శ్రీధర్ బాబుతో పాటు, ఉన్నతస్థాయి అధికారుల బృందం కూడా ఉంది.

# ఎమ్మెల్సీ అభ్యర్థులుగా బల్మూరి వెంకట్, మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,**



ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పోటీ చేసే ఇద్దరు అభ్యర్థుల పేర్లను కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారు చేసింది. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్‌లను ఎంపిక చేసినట్లు బుధవారం అధికారికంగా ప్రకటించారు. నామినేషన్లు దాఖలు చేయడానికి గురువారం(ఈ నెల 18) వరకూ గడువు ఉంది. అద్దంకి దయాకర్‌తో పాటు బల్మూరి వెంకట్‌కు అవకాశం ఇచ్చినట్టు తొలుత ప్రచారం జరిగింది. కానీ, మహేశ్‌కుమార్ గౌడ్‌కు అవకాశం ఇవ్వాలని పార్టీ నిర్ణయించింది. ఎమ్మెల్యేల కోటాలో రెండు ఎమ్మెల్సీ స్థానాల భర్తీకి విడివిడిగా నిర్వహించనున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సంఖ్యాబలం ఉన్నందువల్ల రెండు స్థానాలనూ గెలిచేందుకు అవకాశముంది.

# గణతంత్ర వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఈ నెల 26న పబ్లిక్ గార్డెన్స్ లో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బుధవారం డా.బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. పబ్లిక్ గార్డెన్స్ లో గవర్నర్ జాతీయ జెండాను ఆవిష్కరిస్తారని సీఎస్ తెలిపారు. ఈ నేపథ్యంలో పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించారు. రాజ్‌భవన్, సచివాలయం, శాసనసభ, హైకోర్టు తదితర అన్ని ముఖ్యమైన ప్రభుత్వ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆర్ అండ్ బి శాఖను ఆదేశించారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అన్ని సౌకర్యాలతో కూడిన అంబులెన్స్ ను ఏర్పాటు చేయాలని, తగిన పరిమాణంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆరోగ్యశాఖకు సూచించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణ, ఆహ్వానితులందరికీ తాగునీటి సరఫరా చేపట్టాలని మున్సిపల్ శాఖను కోరారు. అదేవిధంగా, ఇతర సంబంధిత శాఖలు తగిన విధంగా విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. డీజీపీ రవిగుప్తా, పొలిటికల్ సెక్రటరీ రఘునందన్‌రావు, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జితేందర్, ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, గవర్నర్ సెక్రటరీ సురేంద్ర మోహన్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, పోలీస్, డిఫెన్స్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కోదాడ కాంగ్రెస్ నాయకులు



**కోదాడ అక్షిత ప్రతినిధి**

రాష్ట్ర రెవెన్యూ ,సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. బుధవారం కోదాడ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు నివాసంలో చందర్రావు సోదరిని కుమారుడు స్వర్గీయ దీపక్ రావు దశదిన కర్మలో ఆయన పాల్గొని దీపక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం మంత్రి కోదాడకు వచ్చిన సందర్భంగా కోదాడకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఘనంగా శాలువా భూకాలతో మంత్రిని సత్కరించారు కార్యక్రమంకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంబడకర్ర శ్రీనివాసరావు తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఆలేటి రాంబాబు కౌన్సిలర్స్ పెండెం వెంకటేశ్వర్లు షాబుద్దీన్ గంధం యాదగిరి దేగ శ్రీధర్ రజనీకాంత్ కర్రి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.







# బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు బిగ్ షాక్

### రోడ్డు ప్రమాద ఘటనలో కేసు నమోదు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు బిగ్ షాక్ తగిలింది. ప్రజాభవన్ ముందు జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. ఈ కేసులో బీఆర్ఎస్ నేత, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ పేరును పంజాగుట్ట పోలీసులు ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. తన కొడుకు సాహిల్ అలియాస్ రాహిల్ దుబాయ్‌కు పారిపోయేందుకు షకీల్ సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. రోడ్డు ప్రమాద ఘటన తర్వాత.. సాహిల్ దుబాయ్ పారి పోయేందుకు మొత్తం పది ముంది సహాయం చేసినట్లు అనుమానిస్తున్నారు. అందులో ఇద్దరిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. ఇందులో షకీల్ కూడా తన కొడుకు కోసం సహకరించినట్లు గుర్తించారు. ఇక.. ఇప్పటికే సాహిల్ అలియాస్ రాహిల్‌పై లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. అతన్ని దుబాయ్ నుంచి రప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రజా భవన్ ముందు సాహిల్ గత నెల 23వ తేదీన కారుతో బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. నిర్లక్ష్యపూరిత డ్రైవింగ్‌తో ప్రజాభవన్ ఎదుట బారికేడ్లను తన కారుతో ఢీకొట్టాడు. ఘటన సమయంలో కారులో ఇద్దరు యువకులు, ముగ్గురు యువతులు ఉన్నారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. కారు ప్రమాద విజువల్స్ సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. వాటి ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఈ వ్యవహారంలో నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బందిపైనా వేటు వేశారు. సోహెల్ ను దుబాయ్ నుంచి రప్పించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. పోలీసులు కేసును తప్పుదోవ పట్టించారన్న విషయం సీపీ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి వెళ్లింది. దీంతో ఆయన అంతర్గత విచారణకు ఆదేశించారు. సీపీ ఆదేశాల మేరకు వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ ఎంక్వైరీ చేశారు. ప్రజాభవన్ నుంచి పోలీస్ స్టేషన్ దాకా ఉన్న సీసీ టీవీ ఫుటేజీ పరిశీలించారు. స్టేషన్‌లోని కెమెరాలను చూశారు. సోహెల్‌ను స్టేషన్‌కు తీసుకొచ్చినట్లు గుర్తించారు. నైట్ డ్యూటీలో ఉన్న పోలీసులు సోహెల్‌ను తప్పించి అబ్దుల్ ఆసిఫ్ ను నిందితుడిగా చేర్చినట్లు డీసీపీ విజయ్ కుమార్ కు అర్థమైంది. ఆ రోజు నైట్ డ్యూటీలో సీఐ దుర్గారావు, ఏఎస్ఐ విజయ్‌కాంత్ ఉన్నట్లు గుర్తించారు. విచారణ జరుపుతున్న సమయంలో ఇన్‌స్పెక్టర్ దుర్గారావు అస్వస్థతకు గురికాగా.. అతన్ని కేర్ హాస్పిటల్‌కు తరలించారు. తర్వాత ఇన్‌స్పెక్టర్ దుర్గారావును సీపీ శ్రీనివాస్ రెడ్డి సస్పెండ్ చేశారు.

# అయోధ్య వ్యతిరేక కూటమిలో లాలూ

### ప్రతిష్టాపనకు వెళ్లడం లేదని ప్రకటన

**పాట్నా, అక్షిత ప్రతినిధి :**

ఇండియా కూటమి నేతలు ఒక్కొక్కరుగా అయోధ్య కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నారు. తొలుత కాంగ్రెస్ అగ్రనేతలు ప్రతిష్టాపనను బహిష్కరించగా, ఇప్పుడు వారి అడుగుజాడల్లో మిగతావారు కూడా నడుస్తున్నారు. ఈనెల 22న అయోధ్యలో జరగనున్న రామమందిర శంకుస్థాపన కార్యక్రమంలో తాను పాల్గొనబోనని ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ స్పష్టం చేశారు. బుధవారం ఉదయం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 'నేను అయోధ్యలో రామమందిర శంకుస్థాపన కార్యక్రమానికి వెళ్లను' అని అన్నారు. ఇంకా నిర్మాణం దశలోనే ఉన్న రామ మందిర ప్రాణప్రతిష్ఠపై కొన్ని రోజులుగా మత పరమైన అంశాన్ని రాజకీయం చేస్తున్నారంటూ బీజేపీ, ప్రధాని మోదీపై విపక్షాలు తీవ్ర స్థాయిలో మండిప డుతున్నారు. ఈ క్రమంలో పలువురు తాము ఈ వేడుకకు రామని తేల్చి చెప్పేస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, ఎంపీ రాహుల్ గాంధీ, ఆ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ఎన్సీపీ అధినేత శరద్ పవార్, మమతా బెనర్జీ సహా పలువురు నేతలు ఈ కార్యక్రమ ఆహ్వానాన్ని తిరస్కరించిన విషయం తెలిసిందే. తాజాగా లాలూ కూడా ఆ కూటమిలో చేరారు. అయోధ్య రథయాత్రను అద్వానీ ప్రారంభించిన సందర్భంగా బీహార్‌లో నాడు సిఎంగా ఉన్న లాలూ రథయాత్రను అడ్డుకుని అద్వానీని అరెస్ట్ చేశారు.రాబోయే లోక్‌సభ ఎన్నికల కోసం మహాకూటమి మిత్రపక్షాల మధ్య సీట్ల పంపకాల ఏర్పాటులో జాప్యంపై స్పందించిన లాలూ.. సీట్ల పంపకాలకు ఏర్పాట్లకు చాలా సమయం పట్టవచ్చని బదులిచ్చారు.

# పత్రికలు సమాజ హిత సూచికలు

## రాష్ట్ర తహశీల్దార్ల సంఘం అసోసియేట్ అధ్యక్షుడు, వరంగల్ తహశీల్దార్ మొహమ్మద్ ఇక్బాల్



**వరంగల్, అక్షిత బ్యూరో :**

పత్రికలు సమాజ హిత సూచికలని రాష్ట్ర తహశీల్దార్ల సంఘం అసోసియేట్ అధ్యక్షుడు, వరంగల్ తహశీల్దార్ మొహమ్మద్ ఇక్బాల్ అన్నారు. బుధవారం స్థానికంగా అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పేరుకుపోతున్నటువంటి కుళ్ళు, కుతంత్రాలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రభుత్వాలు, సంబంధిత బాధితులను ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ వ్యవస్థలో నాలుగవ ఎస్టేట్ గా (పిల్లర్)గా విలసిల్లు తుందన్నారు. పేద, సామాన్య ప్రజల పక్షాన నిలబడుతూ ఎవరు లేని వారికి సైతం నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్న అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక.. ప్రజా గొంతుకై రెండు తెలుగు రాష్ట్రాల్లో నికార్సైన వార్తలను అందిస్తూ నిజాలను నిర్భయంగాప్రచురిస్తుందన్నారు. పత్రికా, టివి ఛానల్ యాజమాన్యానికి రిపోర్టర్లకు నూతన సంవత్సర 2024 కాలమానిని ప్రారంభిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అణగారిన వర్గాల గొంతెత్తి సమస్యను చెప్పుకోలేని పేద, మధ్యతరగతి వారి గొంతుకై సంబంధిత శాఖలకు ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు వెలికితీస్తూ ప్రజల కోసం పాటుపడుతున్న అతి కొద్ది పత్రికల్లో అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక,అక్షిత టివి ఛానల్ ప్రధాన భూమిక పోషిస్తున్నాయన్నారు. పత్రిక విలువలకు జర్నలిజానికి నిలువెత్తు నిదర్శనం అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక అని అన్నారు. కొన్ని పత్రికలు విలువలకు తిలోదకాలిస్తూ తమకు తోచిన విధంగా వ్యవహరిస్తూ ఉన్నాయని, అటువంటి పత్రికలు మేల్కొని ప్రజా శ్రేయస్సుకు, సమాజాభివృద్ధికి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలువాలని ఆకాంక్షించారు. నిజాలను వెలికితీస్తూ సమాజ చైతన్యానికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులతో పాటు వరంగల్ అక్షిత బ్యూరో చీఫ్ డాక్టర్ పాలడుగుల సురేందర్ పాల్గొన్నారు.

## దర్గపల్లి బస్టాండ్ కటింగ్ షాప్....



**నంగునూర్, అక్షిత ప్రతినిధి:**

నంగునూరు మండలం పరిధిలోగల దర్గపల్లి గ్రామంలో రోడ్డుకే ఉన్న బస్టాండ్ గ్రామ ప్రజలకు కటింగ్ షాపుగా మారింది ఎన్నో నిధులను వెచ్చించి కట్టిన బస్టాండ్ ప్రయాణికులు కాకుండా కటింగ్ షాపుకు మారడం శోచనీయం రోడ్డు పక్కనే ఉన్న బస్టాండ్ కటింగ్ షాప్ గా మారడం అధికారులకు గాని గ్రామ లీడర్లకు గాని కనిపించడం లేదా బస్టాండ్ బస్టాండ్ లాగా ఉంటనే ప్రయాణికులకు మంచిదంటున్నారు. దర్గా పల్లే ప్రజలు.

## దేవాలయాల ప్రాంగణాలు శుభ్రపరిచిన బిజేపి శ్రేణులు



**వరంగల్,అక్షిత బ్యూరో:**

భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు స్వచ్ఛ తీర్థ అభియాన్ మన గుడులను శుభ్రపరచుట కార్యక్రమము స్టేషన్ రోడ్ లో గల ఆకారపు కాశి విశ్వేశ్వర స్వామి దేవాలయంలో పరిసరాలు శుభ్రపరిచారు. బిజెపి జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ ఈనెల 14 నుండి 22 వరకు మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు దేవాలయ ప్రాంగణమును శుభ్రపరచి ఈ కార్యక్రమాన్ని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క హిందువు తమ ప్రాంతంలోని దేవాలయాలను శుభ్రపరచాలని కోరారు. ఈ స్వచ్ఛ తీర్థ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ చీటూరి అశోక్, గంట రవి ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్ ఉపాధ్యక్షులు ఎరుకల రఘునాథ్ రెడ్డి, అపురూప రజనీష్ నేత, ధర్మపురి రామారావు, జెట్లింగ్ శివప్రసాద్, అంకాల జనార్ధన్, ఇనుముల రాజు, గడ్డం భాస్కర్, కాంద్రాతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో లో 15,616 దరఖాస్తులు ....

నంగునూర్, అక్షిత ప్రతినిధి:

నంగునూరు మండలంలో ప్రతి గ్రామంలో మొన్నటి వరకు జరిగినటువంటి ప్రజా పాలన దరఖాస్తులు ఆన్లైన్ పూర్తి చేశారు. అధికారులు దరఖాస్తుల పట్ల శ్రద్ధ వహించి ప్రతి సమస్యను ఆన్లైన్లో అప్లై చేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వేణుగోపాల్ మాట్లాడుతూ నంగునూరు మండలంలో మొత్తం 15,616 దరఖాస్తులు రాగా అన్నిటిని కూడా తప్పులు లేకుండా ఆన్లైన్లో కొట్టడం జరిగిందన్నారు. మండలంలో నంగునూరు గ్రామంలో 1587దరఖాస్తులు వచ్చాయన్నారు. తర్వాత పాలమాకుల లో1002 దరఖాస్తులు వచ్చాయన్నారు ప్రజా పాలనలో వ్యక్తి నింపిన సమాచారాన్ని మాత్రమే ఆన్లైన్లో కొట్టడం జరిగిందన్నారు. మండల ఆఫీసులో ఇచ్చినా ప్రజా పాలన ధరఖాస్తు లను కూడా తీసుకున్నా మన్నారు.

# వేనేపల్లి దీపక్ రావు మృతి బాధాకరం









## కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తా

## కాంగ్రెస్ ప్రభుత్వం హామీలన్నిటినీ అమలు చేస్తుంది

## మాజీ ఎమ్మెల్యే చంద్రరావు నివాసంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**కోదాడ అక్షిత ప్రతినిధి**

వేనేపల్లి దీపక్ రావు మృతి బాధాకరమని రాష్ట్ర రెవెన్యూ ,సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు నివాసంలో చందర్రావు సోదరిని కుమారుడు స్వర్గీయ దీపక్ రావు దశదిన కర్మలో ఆయన పాల్గొని నివాళులర్పించారు. వేనేపల్లి కుటుంబానికి దీపక్ రావు మృతి తీవ్రమైన విషాదం కలిగించిందన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. దీపక్ రావు పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయన పేరు సజీవంగా నిలపాలన్నారు. కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి తన శాఖ ద్వారా నిధులు మంజూరు చేయిస్తానన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ రెడ్డి ముతవరపు పాండురంగరాలతో చర్చించారు అనంతరం ఆయన ఖమ్మం జిల్లా పర్యటనకు తరలి వెళ్లారు కార్యక్రమంలో పందిరి నాగిరెడ్డి కాంగ్రెస్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కందల కోటేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఆలేటి రాంబాబు మాజీ ఎంపిటిసి అంబడకర్ర శ్రీనివాసరావు కౌన్సిలర్స్ పెండెం వెంకటేశ్వర్లు షాబుద్దీన్ గంధం యాదగిరి బత్తినేనిహనుమంతరావు రమణ డేగ శ్రీధర్ రజనీకాంత్ కర్రి సుబ్బారావు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన కార్పొరేటర్లు, ఎమ్మెల్యే..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గా నూతనంగా నియమింపబడిన శ్రీమతి స్నేహ శబరీష్, ఐ.ఏ.ఎస్ ని కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ , హమీద్ పటేల్ , ఉప్పలపాటి శ్రీకాంత్ , శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి ,మాజీ కార్పొరేటర్ శ్రీ సాయి బాబా లతో కలసి మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర మరియు సంక్రాతి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేసి శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి పనుల పై చర్చించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించడం జరిగింది అని , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , గతంలో అభివృద్ధి పనులకు నెలకు డివిజన్ల వారిగా 8 కోట్లు విడుదల అయ్యేవి అని ,ఇప్పుడు 4 కోట్లు మాత్రమే మంజూరు అవుతున్నాయి అని, అవి కూడా సకాలంలో రాలేకపోతున్నాయి అని, సకాలంలో మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, వర్షాలకు గుంతలు పడితే పూడ్చలేని పరిస్థితి నెలకొంది అని , రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ జోనల్ కమిషనర్ శ్రీమతి స్నేహ శబరిష్ ఐ.ఏ. ఎస్ ద్రుష్టి కి వెళ్లడం జరిగినది. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

## జోనల్ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు...

కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:

కూకట్ పల్లి జోనల్ కమిషనర్ గా నూతనంగా భాధ్యతలు స్వీకరించిన అభిలాష అభినవ్ ఐ.ఏ.ఎస్ ను కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు షేరి సతీష్ రెడ్డి లు బుధవారం జోనల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేచేయారు. ఈ సందర్భంగా బండి రమేష్ కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు సమస్యలను జోనల్ కమిషనర్ కు వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.



## జర్నలిస్టుల వార్త సేకరణతో అద్దం పట్టే అక్షరాలు

**అదిలాబాద్ బ్యూరో అక్షిత:-**



జర్నలిజం అంటే ఏమిటి? సరళంగా చెప్పాలంటే, జర్నలిజం అనేది ఇటీవలి సంఘటనలపై నివేదికల ఉత్పత్తి మరియు జర్నలిజం అంటే ఏమిటో అర్థం చేసుకోవడం కష్టం, ఎందుకంటే జర్నలిజం యొక్క నమూనా దశాబ్దాలుగా మారిపోయింది, ఈ రంగంలో కొన్ని పాత్రలు ప్రముఖంగా ఉన్నాయి. రిపోర్ట్ యొక్క సమాచారాన్ని సేకరించడం మరియు దానిని వ్రాతపూర్వక లేదా మౌఖిక రూపంలో అందించడం. ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా మరియు ఇప్పుడు మల్టీమీడియా ద్వారా కూడా ఈ సమాచారాన్ని ప్రజలు స్వీకరిస్తున్నారు. చాలా మంది రిపోర్టర్లు వార్తా సంస్థలతో కలిసి పనిచేస్తుండగా, మరికొందరు ఫ్రీలాన్స్‌ను ఎంచుకుంటారు. సాధారణ రిపోర్టర్లు అన్ని రకాల వార్తలను కవర్ చేస్తారు. అయినప్పటికీ, వారిలో ఎక్కువ మంది క్రీడలు, రాజకీయాలు మొదలైన రంగాలలో ప్రత్యేకత కలిగి ఉంటారు..

## ఆర్థిక సహాయం అందజేసి బాసటగా నిలబడిన జాంబవ మహాసేన నీర్నెముల



**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలం నీర్నెముల గ్రామంలో గతవారం అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం పొందిన ముత్యాల నర్సమ్మ కుటుంబానికి అండగా ఉన్నామని తెలియజేస్తూ,బాసటగా నిలబడిన జాంబవ మహాసేన,వారు మృతుడి కుటుంబానికి 12800 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు,ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, నోముల మల్లేష్, ముత్యాల భిక్షపతి, నోముల రాజశేఖర్, నోముల శ్రీరాములు, నోముల స్వామి, నోముల పర్వతాలు, నోముల నరసింహ, నోముల సుదర్శన్, ముత్యాల దానయ్య, ముత్యాల శివ, నోముల విష్ణు, చిప్పలపల్లి రాములు, చిప్పలపల్లి ముత్తయ్య, ముత్యాల ఉపేందర్, ముత్యాల మహేష్, ముత్యాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ్వర్ గౌడ్ కు షర్మిలా కుమారుడి వివాహా పత్రిక



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

వైయస్ షర్మిల కుమారుడు వైయస్ రాజారెడ్డి వివాహానికి షర్మిల ఆ దేశాల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ కి వివాహ పత్రికను శ్రీ తెట్టెబావి ఆనంద్ మరియు హిమాం హుస్సేన్ లు వారి నివాసంలో కలసి అందజేయడం జరిగింది.

## గచ్చిబౌలి ఇందిరా నగర్ లో నెలకొన్న సమస్యల పరిష్కారం కై ఎమ్మెల్యే గాంధీ కీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ వినతి పత్రం.

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి ఇందిరా నగర్ కాలనీ లో గల పలు సమస్యల పరిష్కారంకు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి కాలనీ వాసులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కి వినతిపత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో నుండి మురుగు నీరు కాలనీ లోకి ప్రవహించి రోడ్లు అన్ని మురుగు మయం అవుతున్నాయి అని , సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు ఎమ్మెల్యే గాంధీని కలసి వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది. దీనికి సానుకూలంగా స్పందించిన స్థానిక ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ మాట్లాడుతూ.. కాలనీ లో నెలకొన్న మురుగు నీటి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని, త్వరలోనే కాలనీ లో పర్యటిస్తామని, మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అన్ని సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని, దశల వారిగా అన్ని పనులు పూర్తి చేసి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. అదేవిధంగా కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని , ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ఎమ్మెల్యే గాంధీ చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సయ్యద్ నయీమ్ వాసులు తదితరులు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# ముదురుతున్న వివాదం

మాల్దీవుల వివాదం రోజురోజుకూ ముదురుతున్నది. ఆ దీవుల రాజ్యం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మహమ్మద్ మాయిజ్జు అంతకంతకు భారత వ్యతిరేక వాగాడంబరాన్ని పెంచుతుండటమే ఇందుకు ప్రబల నిదర్శనం. ఒకప్పుడు మాల్దీవులపై తమిళ ఈలం ఉగ్రవాదుల వత్తాసుతో సైనిక తిరుగుబాటు జరిగినప్పుడు భారత్ తన సైన్యాన్ని పంపి అక్కడి ప్రభుత్వాన్ని కాపాడిన సంగతి చాలామందికి



గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు మాల్దీవుల స్వరం మారిపోయింది. భారతదేశం తన సైనికులను వెనుకకు పిలిపించుకోవాలని మాయిజ్జు డిమాండ్ చేస్తున్నారు. రెండు దేశాల సంబంధాల్లో పెరిగిన దూరాన్ని ఇది తెలియజేస్తున్నది. కొత్తగా ఎన్నికైన మాల్దీవుల అధ్యక్షుడు మొదటగా భారత్ సందర్శించడం అనే సంప్రదాయానికి మాయిజ్జు తిలోదకాలిచ్చి టర్కీ చైనాల పర్యటనకు బయల్దేరటం అంతర్జాతీయంగా చర్చాంశమైంది. మాల్దీవులు భారత్‌కు దూరమవుతూ, చైనాకు దగ్గరవుతున్నదని చెప్పడానికి ఇంతకన్నా సంకేతాలు అక్కర్లేదు. అప్పులిచ్చి, ఆపై ఆక్రమించి,

గుప్పెట్లో పెట్టుకోవడమనే చైనా విస్తరణవాద ప్రణాళికలో మాల్దీవులు ఓ పావుగా మారింది.ఇప్పుడు మన ఇరుగు పొరుగు దేశాల్లో బంగ్లాదేశ్ ఒక్కటే మనకు పూర్తిగా అనుకూలం.

మిగతావన్నీ ఏదోరకంగా చైనా ప్రభావ పరిధిలోకి వచ్చాయి. తాజాగా మాల్దీవులు వాటి సరసన చేరింది. తమ దేశం భారత్‌కు ఇంటివెనుక పెరడు (బ్యాక్‌యార్డ్) లాంటిది కాదని మాయిజ్జు ధిక్కార ధోరణిలో మాట్లాడటం రెండు దేశాల మధ్య పెరిగిన దూరానికి ఓ కొలమానం. భారతదేశంలోని కొన్ని వర్గాలు మాల్దీవులు వద్దు.. లక్షద్వీప్ ముద్దు అనే ప్రచారానికి తెరతీసిన నేపథ్యం తెలిసిందే. ప్రస్తుతం ఈ ప్రచారం జోరందుకున్నది. మాల్దీవులకు బుక్ చేసిన విమాన టిక్కెట్లు, హొటల్ గదులు పెద్ద ఎత్తున రద్దు చేసుకున్నారనే వార్తలు కొద్దిరోజులుగా హల్‌చల్ చేస్తున్నాయి. సినీ నటులు, ఇతర రంగాల ప్రముఖులూ ఇందులో గొంతు కలుపుతున్నట్టు మనం వింటున్నాం. తాజాగా బీజేపీ ముఖ్యమంత్రులూ ఈ ప్రచారంలో వచ్చి చేరడం కొంత వైపరీత్యంగానే కనిపిస్తున్నది. ఇవన్నీ మాల్దీవుల ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటైన టూరిజాన్ని దెబ్బతీసేవిధంగా ఉన్నాయనేది తెలిసిందే. దౌత్యంలో దుందుడుకుతనం పనికిరాదు. కానీ దురదృష్టవశాత్తూ ఇప్పుడు అదే విదేశాంగ విధానమై కూర్చున్నది.

మాల్దీవులను కాదనడం వరకు సరే. అందుకు ఎవరి కారణాలు వారికి ఉండొచ్చు. కానీ మధ్యలో లక్షద్వీప్ పేరెందుకు ఎత్తుతున్నారనేది ఇక్కడ ప్రశ్న. మన దేశంలో మరే ఇతర టూరిస్టు కేంద్రాలు లేవా? అంటే రకరకాల వాదాలు వినిపిస్తున్నాయి. నైసర్గిక సౌందర్యంతో అలరారే లక్షద్వీప్‌ను టూరిస్టు కేంద్రంగా అభివృద్ధి చేసి తద్వారా వ్యాపారాభివృద్ధి చేసుకోవచ్చని మన దేశంలో కొందరు భావిస్తుండటం ఇందుకు ప్రధాన కారణంగా చెప్తున్నారు. దీనిపై పర్యావరణవాదులు మొదటి నుంచీ అభ్యంతరం చెప్తూనే ఉన్నారు. మరోవైపు టూరిస్టులు వరదలా వస్తే తట్టుకునే శక్తి లక్షద్వీప్‌కు అసలే లేదని అక్కడి ఎంపీ స్వయంగా ప్రకటించడం ఇక్కడ గుర్తుంచుకోవాలి. చైనాతో దోస్తీ వల్ల దీర్ఘకాలికంగా ఎదురయ్యే ముప్పు గురించి మాల్దీవుల నాయకత్వానికి తెలిసేలా చేయాలి. అందుకు దౌత్యపరమైన పరిణతితో వ్యవహరించడం ఎంతైనా అవసరం.

## అదానీ షేర్లను తగ్గించుకున్న ఎల్ఐసీ

### క్యూ3లో 3.7 కోట్ల షేర్ల విక్రయం

న్యూఢిల్లీ,

ఏడాదికాలంగా వివాదాలకు కేంద్ర బిందువైన అదానీ గ్రూప్ షేర్లను లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసీ) క్రమేపీ తగ్గించుకుంటున్నది. ముఖ్యంగా మూడు అదానీ కంపెనీలు..అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్ వాటాల్ని పెద్ద మొత్తంలో విక్రయించింది. 2023 డిసెంబర్ త్రైమాసికంలో ఈ మూడు కంపెనీలకు చెందిన 3.73 కోట్ల షేర్లను ఎల్‌ఐసీ వదిలించుకుంది. గౌతమ్ అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడుతున్నదంటూ గత ఏడాది జనవరిలో యూఎస్ హెడ్జ్ ఫండ్ హిండెన్‌బర్గ్ రిపోర్ట్ వెలువడిన తర్వాత ఈ కంపెనీల్లో ఎల్‌ఐసీ పెట్టుబడులపై వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే ఎల్‌ఐసీ ద్వారా అదానీ షేర్లను కొనిపిస్తున్నదంటూ పలు రాజకీయ పక్షాలు ఆరోపించిన విషయం విదితమే. 2023 జనవరి 27నాటికి అదానీ గ్రూప్ షేర్లలో ఎల్‌ఐసీకి రూ.56,142 కోట్ల విలువైన పెట్టుబడులు ఉండగా, జూన్‌కల్లా ఇవి రూ.30,000 కోట్లలోపునకు తరిగిపోయాయి. తదుపరి స్టాక్ మార్కెట్ ర్యాలీలో భాగంగా ఈ గ్రూప్ షేర్లు సైతం క్రమేపీ పెరగడంతో 2023 సెప్టెంబర్ చివరినాటికి వీటి విలువ రూ.45,025 కోట్లకు చేరింది. అటుతర్వాత మరింత ర్యాలీ జరిగిన కారణంగా కొన్ని అదానీ కంపెనీల షేర్లను ఎల్‌ఐసీ విక్రయిస్తూ వచ్చింది. విక్రయ వివరాలు

అదానీ ఎనర్జీ సొల్యూషన్స్: క్యూ2లో 3.68 శాతంగా ఉన్న వాటాను క్యూ3లో 3 శాతానికి తగ్గించుకున్నది. ఈ త్రైమాసికంలో అదానీ ఎనర్జీ షేరు 42 శాతం పెరిగింది.అదానీ ఎంటర్‌ప్రైజెస్: గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో ఎల్‌ఐసీ వాటా 4.23 శాతం నుంచి 3.93 శాతానికి తగ్గింది. క్యూ3లో ఇది 29 శాతం ర్యాలీ చేసింది.అదానీ పోర్ట్స్: అదానీ గ్రూప్ కంపెనీలన్నింటిలోకి అదానీ పోర్ట్స్‌లోనే కార్పొరేషన్‌కు అధిక వాటా ఉన్నది. క్యూ2లో 9.07 శాతం ఉండగా, క్యూ3లో ఇది 7.86 శాతానికి తగ్గింది. ఈ షేరు డిసెంబర్ త్రైమాసికంలో 46 శాతం ఎగిసింది.ఇతర అదానీ స్టాక్స్..ఏసీసీ, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ టోటల్ గ్యాస్‌ల్లో ఎల్‌ఐసీ వాటా యథాతథంగా ఉన్నది. క్యూ2ఓ 4,500 అంబూజా సిమెంట్స్ షేర్లను కొనుగోలు చేసింది. ఈ కంపెనీని అదానీ గ్రూప్ కొనుగోలు చేయకముందు నుంచి ఎల్‌ఐసీకి 6 శాతం మేర వాటా ఉన్నది.



# హెచ్‌ఎఫ్‌సీలకు ఆర్బీఐ ఝులక్

## కఠినతరం కానున్న డిపాజిట్ల నిబంధనలు

ముంబై,

హౌజింగ్ ఫైనాన్స్ కంపెనీ (హెచ్‌ఎఫ్‌సీ)లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఝులక్ ఇచ్చింది. పబ్లిక్ డిపాజిట్లకు సంబంధించిన నిబంధనల్ని కఠినతరం చేస్తూ తాజాగా పలు ప్రతిపాదనల్ని చేసింది. ఈ క్రమంలోనే డిపాజిట్ల మెచ్యూరిటీ కాలాన్ని ఐదేండ్లకు తగ్గించాలని నిర్ణయించింది. అంతేగాక చెల్లింపులకుగాను ఉండాల్సిన లిక్విడ్ అసెట్స్ పెంచాలని కూడా చూస్తున్నది. ప్రస్తుతం ఏడాది నుంచి పదేండ్లదాకా మెచ్యూరిటీ డిపాజిట్లను హెచ్‌ఎఫ్‌సీలు తీసుకోవచ్చు. అయితే దీన్ని ఏడాది నుంచి ఐదేండ్లకే ఆర్బీఐ కుదిస్తున్నది. కానీ ఇప్పటికే ఉన్న డిపాజిట్లు మాత్రం పాత నిబంధనల ప్రకారమే మెచ్యూరిటీ అవుతాయి. ఇక డిపాజిట్ల కోసం హెచ్‌ఎఫ్‌సీలు మెయింటేన్ చేయాల్సిన లిక్విడ్ అసెట్స్ ఇప్పుడు 13 శాతంగా ఉండాలి. అయితే వచ్చే మార్చి ఆఖరుకల్లా 15 శాతానికి పెంచనున్నారు. కాగా, ప్రస్తుతం మార్కెట్‌లో 9 హెచ్‌ఎఫ్‌సీలు డిపాజిట్లను తీసుకుంటున్నాయి. వాటిలో ఐసీఐసీఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ, ఎల్‌ఐసీ హౌజింగ్ ఫైనాన్స్ కంపెనీ, మణిపాల్ హౌజింగ్ ఫైనాన్స్ సిండికేట్, పీఎన్‌బీ హౌజింగ్ ఫైనాన్స్, సుందరం హోమ్ ఫైనాన్స్, కెన్ ఫిన్ హోమ్స్, సెంట్ బ్యాంక్ హోమ్ ఫైనాన్స్, ఆధార్ హౌజింగ్ ఫైనాన్స్, హౌజింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఉన్నాయి. నేషనల్ హౌజింగ్ బ్యాంక్ (ఎన్‌హెచ్‌బీ) వివరాల ప్రకారం సరళ్ హోమ్ ఫైనాన్స్, జీఐసీ హౌజింగ్, రెప్కో హోమ్ ఫైనాన్స్ కూడా డిపాజిట్లను అనుమతిస్తున్నాయి. అయితే ముందుగా ఎన్‌హెచ్‌బీ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.

### ఏప్రిల్ 1 నుంచి..

ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి సవరించిన ఫెయిర్ లెండింగ్ విధానం అమల్లోకి రానున్నట్టు ఆర్బీఐ ప్రకటించింది. ఇది రుణ ఎగవేతలపై ఇష్టారీతిన బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లు జరిమానాలు వేయకుండా నిరోధిస్తుంది. గత ఏడాది ఆగస్టు 18న ఆర్బీఐ ఈ కొత్త నిబంధనల్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే.

### ఆర్బీఐ పాలసీపై..

ఈ ఏడాది ఆగస్టు నుంచి కీలక వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ తగ్గించవచ్చని జపాన్ బ్రోకరేజీ దిగ్గజం నోమురా అంచనా వేసింది. ఆగస్టు నుంచి వరుస ద్రవ్యసమీక్షల్లో రెపోరేటు 1 శాతం తగ్గేందుకు వీలున్నట్టు పేర్కొన్నది. ద్రవ్యోల్బణం మున్ముందు తగ్గుముఖం పడితే వడ్డీరేట్లు ఇంకా దిగిరావచ్చన్నది. ఈ నేపథ్యంలోనే జనవరిలో రిటైల్ ధరల సూచీ 5 శాతం దరిదాపుల్లోకి రావచ్చన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. కాగా, డిసెంబర్‌లో 4 నెలల గరిష్ఠాన్ని తాకుతూ రిటైల్ ద్రవ్యోల్బణం 5.7 శాతంగా, 9 నెలల గరిష్ఠాన్ని చేరుతూ టోకు ద్రవ్యోల్బణం 0.73 శాతంగా నమోదైన విషయం తెలిసిందే. విజృంభిస్తున్న ద్రవ్యోల్బణాన్ని అడ్డుకునేందుకే ఆర్బీఐ వరుస వడ్డింపుల్లో రెపోరేటును 2.5 శాతం పెంచిన సంగతి విదితమే. ప్రస్తుతం రెపో 6.5 శాతం గా ఉన్నది. దీంతో గృహ, వాహన, వ్యక్తిగత తదితర రుణాలన్నీ ప్రియమైపోయాయి. రుణగ్రహీతలపై ఈఎంఐల భారం కూడా పెరిగిపోయింది. నిజానికి కరోనా సమయంలో దిగాలు పడిన ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపర్చేందుకు రెపోరేటును ఆర్బీఐ పెద్ద ఎత్తున తగ్గించింది. ఫలితంగా అంతా రుణాలను తీసుకుని ఇండ్లు, వాహనాలను కొన్నారు. రియల్ ఎస్టేట్, ఆటో రంగాలకు ఇది ఎంతగానో కలిసొచ్చింది. అయితే కరోనా తగ్గడం, ద్రవ్యోల్బణం మళ్లీ పెరగడంతో రెపోను ఆర్బీఐ పెంచేసింది.





# వ్యక్తిగత రుణాలు ప్రియం?

## ఈ ఏడాది వడ్డీరేట్లు 1.5 శాతం వరకు పెరిగే అవకాశం..!

వ్యక్తిగత రుణాలు ఖరీదెక్కనున్నాయా? అంటే రుణదాతల నుంచి అవుననే సమాధానాలే వస్తున్నాయిప్పుడు. ఆర్బీఐ తెచ్చిన కొత్త నిబంధనలతో ఈ ఏడాది వడ్డీరేట్లు 1.5 శాతం వరకు పెరిగే వీలుందని చెప్తున్నారు. అన్‌సెక్యూర్డ్ లోన్ల విభాగంలో ఉన్న వ్యక్తిగత రుణాల వంటివి గడిచిన కొన్నేండ్లుగా విపరీతంగా పెరుగుతుండటాన్ని ఆర్బీఐ గమనించింది. ఈ క్రమంలోనే రిస్క్ వెయిటేజీని 100 నుంచి 125 శాతానికి పెంచింది. వచ్చే నెల 29కల్లా కొత్త నిబంధనల్ని ఆర్బీఐ పర్యవేక్షణలో ఉన్న అన్ని బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)లు తప్పక పాటించాల్సిందే. ఇప్పటికే ఆయా బ్యాంకులు ఈ దిశగా అడుగులు వేయగా, మరికొన్ని సిద్ధమవుతున్నాయి.

### ఏం జరుగుతుంది?

ఆర్బీఐ కొత్త రూల్స్‌తో వ్యక్తిగత రుణాలను తీసుకున్నవారు మరింతగా చెల్లించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు ఈ పర్సనల్ లోన్ల కోసం తమ మూలధన నిల్వల్ని పెంచుకోవాల్సి వస్తున్నది మరి. నిపుణుల వివరాల ప్రకారం ప్రస్తుతం బ్యాంకులిచ్చే ప్రతీ రూ.100 పర్సనల్ లోన్‌కు తమ డిపాజిటర్ల ప్రయోజనాల రక్షణార్థం మరో రూ.100ను బ్యాంకులు రిస్క్-వెయిటెడ్ అసెట్స్‌గా పెట్టాల్సి వస్తున్నది. అయితే ఆర్బీఐ సవరించిన రూల్స్‌తో ఇక రూ.125ను కేటాయించాలి. ఇక క్యాపిటల్ అడికసీ రేషియో (సీఏఆర్) కింద ఈ రూ.125లో 9 శాతం (రూ.11.25) పక్కన పెట్టాలి. ఇంతకుముందు ఇది రూ.9గానే ఉండేది. అంటే ప్రతీ రూ.100 పర్సనల్ లోన్‌కు అదనంగా రూ.2.25 క్యాపిటల్‌ను బ్యాంకులు సమకూర్చుకోవాల్సి వస్తున్నది. ఈ భారం అంతిమంగా రుణగ్రహీతలపైనే పడుతుందని, వడ్డీరేట్ల పెంపు ద్వారానే అది ఉంటుందని ఇండస్ట్రీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది పర్సనల్ లోన్లపై వడ్డీరేట్లు గరిష్ఠంగా 1.5 శాతం వరకు పెరగవచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఇదిలావుంటే క్రెడిట్ కార్డుదారులకూ ఈ కొత్త రూల్స్ సెగ తగలనున్నది. బ్యాంకులు రిస్క్




వెయిటేజీని 150 శాతానికి పెంచాలి. ఇప్పుడు 125 శాతమే. ఎన్‌బీఎఫ్‌సీలు కూడా ఇప్పుడున్నదానికి 25 శాతం పెంచాలి. దీంతో క్రెడిట్ కార్డు వినియోగదారులూ అధికంగా చెల్లించాల్సి వస్తున్నది. ఈ రూల్స్‌తో మార్కెట్ల నుంచి రుణదాతలు ఎక్కువ నిధులను సమీకరించాల్సి వస్తున్నదని, దాంతో సదరు మొత్తాలకు చెల్లించే సొమ్మును రుణగ్రహీతల నుంచే సహజంగా వడ్డీరేట్ల పెంపుతో వసూలు చేస్తారని బ్యాంకింగ్ నిపుణులు చెప్తున్నారు. కనుక అధిక వడ్డీరేట్ల భారం తప్పదనే అంటున్నారు.

# ఎద్దు నవ్వాలె, ఎవుసం బతుకాలె!


ఏ దేశానికైనా పల్లెలే పట్టుగొమ్మలు. పల్లెలు పచ్చగా ఉంటేనే దేశం సుభిక్షంగా వర్ధిల్లుతుంది. ఈ సంగతి గమనించినబీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయరంగ అభివృద్ధికి విశేష కృషి చేసింది. దీని కారణంగా తెలంగాణ గ్రామీణ, ఆర్థిక జీవనానికి జవసత్వాలు వచ్చాయి. సంపద ఒక్కరి దగ్గరే పోగు కాకుండా ప్రజలందరి చేతుల్లోకి వెళ్లింది. రైతు జీవనభద్రతే జాతి ఆహారభద్రత అని గుర్తెరిగిన పాలకుడు కేసీఆర్.పాలకుల నిర్లక్ష్యంతో సేద్యం సంక్షోభంలో చిక్కుకుపోయింది. రైతు ప్రయోజనాలను, సేద్య ప్రగతిని, గ్రామీణాభివృద్ధిని వేర్వేరుగా పరిగణించినంత కాలం దేశ ప్రగతి ఎండమావి అని గ్రహించిన కేసీఆర్, రైతు స్వావలంబన కోసం కృషిచేశారు. ఈ కృషి ఫలితంగా భూమి ఉత్పత్తి వనరుగా, భూమే ఆదాయ మార్గంగా నేటి తెలంగాణ పల్లెలు పచ్చని పంటలతో అలరారుతున్నాయి.

రాష్ట్రంలోని 58 శాతం జనాభా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నది. సాగు నీరు, రైతుబంధు, రైతుబీమా, పంట కొనుగోళ్లు, ఉచిత కరెంటుతో కేసీఆర్ ప్రభుత్వం వ్యవసాయానికి వెన్నుదన్నుగా నిలిచింది. అంతర్జాతీయ వ్యవసాయ వేదికలపై తెలంగాణ పథకాలు, ప్రగతిపై చర్చ జరుగుతున్నది. ఐరాస సంస్థ ఎఫ్ఏవో (ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్) గుర్తించిన ప్రపంచ 20 ఉత్తమ పథకాల్లో రైతుబంధు, రైతుబీమా నిలవడం రాష్ట్రానికి గర్వకారణం. అమెరికాలో ఓ అంతర్జాతీయ వేదికపై తెలంగాణ వ్యవసాయ విజయాల గురించి చెప్పమని ఆహ్వానించడం రాష్ట్ర ఖ్యాతిని చాటింది. పత్తిని ప్రోత్సహించడం మూలంగా రాష్ట్రంలో జిన్నింగ్ మిల్లులు 400కు పెరిగాయి. వరి ఉత్పత్తి పెరగడంతో వేల సంఖ్యలో రైస్ మిల్లులు ఏర్పడ్డాయి. పంటల మార్పిడిలో తెలంగాణ రైతాంగం ముందున్నది.గతంలో 30 వేల ఎకరాలున్న ఆయిల్‌పామ్ విస్తీర్ణం అతి తక్కువకాలంలో లక్షా 94 వేల ఎకరాలకు చేరింది. విస్తీర్ణంలో తెలంగాణ కన్నా పెద్దగా ఉన్న యూపీ, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలు తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ ప్రగతి కోసం పెడుతున్న ఖర్చులో 25 శాతం కూడా పెట్టడం లేదు. రాష్ట్రంలో సహకార రంగంలో రూ.6 వేల కోట్లున్న టర్నోవర్ నేడు రూ.20 వేల కోట్లకు పెరిగింది. వ్యవసాయంలో చెరువుల ప్రాధాన్యాన్ని గుర్తించిన కేసీఆర్ ప్రభుత్వం 'మిషన్ కాకతీయ' ద్వారా చెరువుల్లో పూడిక తీసి వాటిని సాగు యోగ్యంగా మార్చింది. ఫలితంగా తెలంగాణలో 2014 నాటికి 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగు విస్తీర్ణం పదేండ్లలో.. 2022-23 నాటి కి 2.38 కోట్ల ఎకరాలకు



పెరిగింది. దీనికితోడు ఉద్యానవన పంటలు 11.50 లక్షల ఎకరాల్లో సాగవుతున్నాయి.వ్యవసాయరంగం 81.6 శాతం వృద్ధిని సాధించిందంటే బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న చర్యలే కారణం. రాష్ట్ర జీఎస్డీపీ రూ.3.50 లక్షల కోట్ల నుంచి రూ.13.50 లక్షల కోట్లకు పెరిగింది. అందులో వ్యవసాయరంగ వాటా 18.5 శాతం ఉండటం విశేషం.రైతు ఆత్మహత్యల పీడను తెలంగాణలో లేకుండా చేయాలని, రైతు ఆత్మహత్యలు లేని తెలంగాణ సాకారం కావాలని కేసీఆర్ సంకల్పించారు. ఇందుకు రైతులను రుణ విముక్తులను చేయడమే మార్గమని ఆయన ఆలోచించారు. ఇందుకోసమే పంట రుణమాఫీకి శ్రీకారం చుట్టారు. 2014 ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రూ.లక్ష రుణం గల 40.74 లక్షల మంది రైతులకు చెందిన రూ.17,351 కోట్ల రుణాలను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా మాఫీ చేసింది. 2018లో మరోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి విడతలో 5.41 లక్షల మంది రైతులకు చెందిన రూ.1,198 కోట్ల రుణాలను మాఫీ చేసింది. రెండో విడతలో 22.46 లక్షల మంది రైతులకు చెందిన రుణమాఫీ కోసం రూ.18,242 కోట్లను రైతులకు అందజేసింది.బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయరంగం అభివృద్ధిపై దృష్టిసారించి దాని బడ్జెట్‌ను పెంచి విశేష కృషిచేసిన కారణంగా తెలంగాణలో ఐదు విప్లవాలు సాకారమయ్యాయి. అవి గ్రీన్ రెవెల్యూషన్, వైట్ రెవెల్యూషన్, పింక్ రెవెల్యూషన్, బ్లూ రెవెల్యూషన్, ఎల్లో రెవెనల్యూషన్. వీటిలో తెలంగాణ గణనీయమైన వృద్ధి సాధించింది. స్వరాష్ట్రంలో వరితో పాటు ఇతర పంటల సాగు విస్తీర్ణం పెరిగింది. ప్రస్తుతం వరి సాగు విస్తీర్ణం 121 లక్షల ఎకరాలు కాగా, ధాన్యం ఉత్పత్తి 262 లక్షల టన్నులకు పెరిగింది. 2015-16తో పోల్చితే ధాన్యం ఉత్పత్తి 400 శాతం పెరిగింది. పాడి పరిశ్రమను, పాడి రైతులను ప్రోత్సహించడంతో పాల ఉత్పత్తి భారీగా పెరిగింది. 2014-15లో 42 లక్షల టన్నుల పాలు ఉత్పత్తి కాగా 2023 నాటికి 58 లక్షల టన్నులకు పెరిగి 38 శాతం పెరుగుదల నమోదైంది. పాడి రైతులకు దేశంలో మరెక్కడా లేనివిధంగా లీటర్‌కు రూ.4 ప్రోత్సాహకం అందించింది. ఈ మేరకు రూ.300 కోట్లు రైతులకు ఇచ్చింది.కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీ పథకం పింక్ రెవెల్యూషన్‌ను సృష్టించింది. గొర్రెల సంఖ్యలో తెలంగాణ దేశంలోనే నంబర్ 1 స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 1.91 కోట్ల గొర్రెలున్నాయి. ఈ పథకంతో గొర్రెల సంఖ్య 48.51 శాతం పెరిగింది. 10.04 లక్షల టన్నుల మాంసం ఉత్పత్తితో దేశంలో తెలంగాణ 5వ స్థానంలో నిలిచింది. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీతో రాష్ట్రంలో నీలి విప్లవం ఆవిష్కృతమైంది. చేపల ఉత్పత్తి 2.68 లక్షల టన్నుల నుంచి 3.90 లక్షల టన్నులకు పెరిగింది. చేపల ఉత్పత్తి విలువ రూ.2,637 కోట్ల నుంచి రూ.5,960 కోట్లకు పెరిగింది. ఆయిల్‌పాం సాగు ఎల్లో విప్లవానికి దారితీసింది. మొత్తం 20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు కోసం ప్రణాళిక రూపొందించింది. ఇప్పటివరకు 1.94 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పాం సాగవుతున్నది. ఇలా పలురకాల వ్యవసాయ పథకాలకు రూ.4.5 లక్షల కోట్లు ఖర్చు చేసింది ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వమే.ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం ద్వారా 45 లక్షల ఎకరాలకు సాగు నీరందింది. పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా దక్షిణ తెలంగాణలో 6 జిల్లాల్లోని మరో 12.30 లక్షల ఎకరాలకు సాగు నీరు అందనున్నది. ఇవీ%ూ% తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కేసీఆర్ ప్రభుత్వం సాధించిన విజయాలు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పట్టుదల రాష్ట్ర వ్యవసాయరంగం దశదిశను మార్చేసింది. రైతుల ఆర్థిక స్థితిగతుల్లో మార్పులు వచ్చాయి. అయితే రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం రైతును, రాష్ట్ర వ్యవసాయరంగాన్ని ఇలాగే అభివృద్ధి దిశగా పయనింపజేస్తుందా, మళ్లీ మొదటికే తెస్తుందా అంటే కాలమే సమాధానం చెప్పాలి. ఏదేమైనా రైతాంగం సంబురంగా ఉంటేనే యావత్ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లుతుందనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరువరాదు.

# విదేశీ విద్యకు మొండిచెయ్యి



దళితులు, బీసీలు, మైనారిటీలతో పాటు అగ్రవర్ణాలకు చెందిన నిరుపేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వం విదేశీ విద్య, స్వయం ఉపాధి తదితర పథకాలు ప్రవేశపెట్టి, ఆయా వర్గాలను ఆదుకొన్నది. ఈ 75 ఏండ్లలో రాష్ట్రంలో గానీ, కేంద్రంలో గానీ ఏ ప్రభుత్వం కూడా అగ్రవర్ణ పేదల సంక్షేమం కోసం ఒక్క పథకాన్ని ప్రకటించలేదు. కానీ, తెలంగాణలోని సకలజనుల శ్రేయస్సే ధ్యేయంగా అధికారంలోకి వచ్చిన కేసీఆర్ 2017లో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తును ఏర్పాటు చేసి పేద బ్రాహ్మణుల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తిగా ఖ్యాతి దక్కించుకొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్ట్ 2001 కింద బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తున్నది. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఆధ్వర్యంలో మొత్తం 8 పథకాలు అమలవుతున్నాయి. అవి.. వివేకానంద విదేశీ విద్యా పథకం, శ్రీరామానుజ ఫీజు రీయింబర్స్‌మెంట్, వేద, శాస్త్ర పండితులకు గౌరవ వేతనం, వేదహిత %--% వేద పాఠశాలలు, వేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, సంప్రదాయ పాఠశాల %--% కంచి కామకోటి పీఠం, ఔత్సాహిక పారిశ్రామిక, వ్యాపారవేత్తలకు ప్రోత్సాహం, విప్రహిత బ్రాహ్మణ సదనం, తెలంగాణ బ్రాహ్మణ నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు శిక్షణనివ్వడం వంటి కార్యక్రమాలున్నాయి.

విదేశాల్లో చదువుకోవాలనుకునే పేద బ్రాహ్మణ విద్యార్థులు ఆర్థికసాయం పొందేందుకు, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం, పారిశ్రామిక ప్రోత్సాహానికి ఈ పరిషత్తు గత ఆరేండ్లుగా అండదండలు అందిస్తున్నది. కళాశాల ఫీజుల రాయితీలతో పాటు విదేశీ విద్యా పథకాల కింద ఒక్కో విద్యార్థికి రూ.20 లక్షల వరకు సాయం అందించింది. 2023 జనవరిలో ఇంటర్వ్యూలో ఉత్తీర్ణులైన 121 మంది పేద విద్యార్థులకు అప్పటి ప్రభుత్వం విదేశీ విద్యా పథకానికి సంబంధించి మంజూరు పత్రాలు అందించింది. ప్రభుత్వ సాయంపై నమ్మకంతోనే వారంతా బ్యాంకుల్లో రుణాలు తీసుకొని అమెరికా, కెనడా తదితర దేశాల్లో ఉన్నత విద్య కోసం వెళ్లారు. ఒక్కొక్కరు రూ.50 లక్షల పైచిలుకు రుణాలు చేసి విదేశాల్లో మాస్టర్స్ చదువుతున్నారు. ప్రస్తుతం వారి ఎంఎస్ పూర్తి కావస్తున్నది కానీ ఇంతవరకు నిధులు వారి ఖాతాల్లో జమ కాలేదు.విదేశీ విశ్వవిద్యాలయాల్లో ఫీజు రూ.40 లక్షలపైనే ఉంటుంది. గత జనవరి నుంచి పలుమార్లు అప్పటి ప్రభుత్వాన్ని ఈ విషయం గురించి విన్నవించాం. తీరా నిధులు అందించే సమయానికి ఎన్నికల కోడ్ అడ్డు వచ్చింది. దీంతో మరోసారి నిరాశ తప్పలేదు. ఈ పథక నిధులు ఆపటం వల్ల ఎందరో పేద విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికే విద్యార్థులు బ్యాంకుల్లో తీసుకొన్న రుణాల వడ్డీని వారి తల్లిదండ్రులు చెల్లిస్తున్నారు.మంజూరై ఏడాది గడిచినా ఇప్పటివరకు లబ్ధిదారులకు డబ్బు అందలేదు. ప్రాధాన్య క్రమంలో వివేకానంద విదేశీ విద్యా పథకాన్ని విస్మరించటం వల్ల రుణ భారం పెరుగుతున్నది. గత ప్రభుత్వం ఏటా రూ.100 కోట్ల నిధులను కేటాయించేది. ఈ నిధులతోనే వివిధ పథకాలు అమలవడంతో పేద బ్రాహ్మణుల స్థితిగతులు మెరుగయ్యాయి. ప్రభుత్వాలు మారినప్పుడు సంక్షేమ పథకాల విధానాల్లో మార్పులు అనివార్యమే. నామినేటెడ్ పోస్టులను రద్దు చేయడంలో అర్థం ఉన్నది. కానీ, వారితో పాటు లబ్ధిదారులను కూడా తొలగించడం సరైనది కాదు. అలాగే సంక్షేమ పథకాలను రద్దు చేయడం సబబు కాదు.విదేశాల్లో పీజీ, ఇతర ఉన్నత విద్యా కోర్సులు అభ్యసిస్తున్న వెనుకబడిన తరగతుల (బీసీ),ఆర్థికంగా వెనుకబడిన తరగతుల (ఈబీసీ) విద్యార్థులకు మహాత్మా జ్యోతిబాపూలే విదేశీ విద్యా నిధి పథకం కింద ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.20 లక్షలు అందజేస్తున్నది. విద్యార్థుల ట్యూషన్ ఫీజులు, ఇతర ఖర్చుల కోసం ప్రభుత్వం అందించే ఈ ఆర్థిక సాయం ఉపయోగపడుతున్నది. కాగా, మహాత్మా జ్యోతిబాపూలే ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకంలో మార్పులు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన ఈ పథకం మార్గదర్శకాలను మార్చేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతున్నట్టు సమాచారం. మార్పులు చేస్తే చేయండి.. కానీ ఇదివరకే మంజూరు పత్రాలు పొంది విదేశాల్లో చదువుతున్న వారికి మొండిచెయ్యి చూపకూడదు.గత ప్రభుత్వం ఏటా జనవరిలో 150 మంది,ఆగస్టులో 150 మందిని ఎంపిక చేసి ఆర్థికసాయం చేసింది. దీంతో పాటు వీసా, ప్రయాణ ఖర్చులకు గరిష్ఠంగా రూ.50 వేలు అందించింది. ఇప్పటివరకు ఈ పథకం కింద సుమారు 2,700 మంది విద్యార్థులు లబ్ధి పొందినట్టు తెలుస్తున్నది. ఇదే తరహాలో ఎస్సీ, ఎస్టీలకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద సాయం అందిస్తున్నది. ఈ పథకాలన్నీ అటకెక్కితే పేద విద్యార్థుల కష్టాలు వర్ణనాతీతం.తెలంగాణలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారుల విషయంలో సానుభూతితో వ్యవహరించాలి. ఇప్పటివరకు ఈ పథకాల కింద మంజూరు పత్రాలు పొందినవారికి తక్షణమే నిధులు విడుదల చేసి ఆయా వర్గాల పేద విద్యార్థులను ఆదుకోవాలి. విధివిధానాల్లో మార్పుచేర్పులు చేసే విషయంలో ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ, ఈ పథకం మీద కోటి ఆశలు పెట్టుకొని బ్యాంకుల్లో భారీగా రుణాలు తీసుకొని విదేశాలకు వెళ్లిన పేద విద్యార్థుల ఆశలు అడియాసలు కాకూడదు. ప్రభుత్వాలు మారినా పేదలకు అందే సంక్షేమ పథకాలు మారకూడదు.

# వివాదంలో 'మునక'!


ప్రధాని నరేంద్ర మోదీ లక్షద్వీప్ సముద్రతీరంలో సేదదీరుతూ సాయం సంధ్య వైపు చూస్తున్న ఫొటో మీడియాలో వైరలైంది. అదే ఫొటో మాల్దీవుల్లో రాజకీయ సంక్షోభానికి దారితీయడం గమనార్హం. మాల్దీవుల మంత్రులు ముగ్గురు ప్రధాని మోదీ లక్షద్వీప్ విహారంపై చేసిన తీవ్ర వ్యాఖ్యలపై దుమారం చెలరేగింది. మాల్దీవులు టూరిజాన్ని దెబ్బతీసి లక్షద్వీప్‌ను ప్రోత్సహించడమే మోదీ లక్ష్యమని మాల్దీవుల మంత్రులు విమర్శించారు. విమర్శ వరకైతే ఫరవాలేదు కానీ వారు ఉపయోగించిన భాషపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. భారతీయ సామాజిక మాధ్యమాల్లో ఆ ముగ్గురు మంత్రులపై విమర్శలు పోటెత్తాయి. మాల్దీవుల విహారయాత్రకు భారత పౌరులు బుక్ చేసుకున్న విమానం టికెట్లు, హోటళ్ల గదులు పెద్దఎత్తున రద్దు చేసుకుంటున్నట్టు వార్తలు వెల్లువెత్తాయి. దీంతో అధ్యక్షుడు ముయిజూ నష్ట నివారణ చర్యలు చేపట్టారు. ఈ వివాదం చిలికి చిలికి గాలివానగా మారడంతో చివరికి ఆ ముగ్గురిని బర్తరఫ్ చేశారు.వారి వ్యాఖ్యలతో తమ ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని ప్రకటించారు కూడా.

మాల్దీవులు ప్రధానంగా టూరిజంపై ఆధారపడిన దేశం. చేపల వేట తర్వాత రెండో అతిపెద్ద ఆదాయ వనరు టూరిజమే. జీడీపీలో 28 శాతం, విదేశీమారక ద్రవ్యంలో 60 శాతం పర్యాటకమే సమకూరుస్తుంది. ఆ దేశాన్ని సందర్శిస్తున్న భారతీయుల సంఖ్య ఏటా పెరుగుతున్నది. 2023లో అత్యధికంగా 2,09,198 మంది భారతీయులు ఆ దేశంలో పర్యటించారు. తాజా వివాదంతో పెద్ద సంఖ్యలో భారతీయులు వెనుకకు తగ్గుతున్నట్టు వార్తలు వెలువడుతున్నాయి. అంతేకాకుండా మాల్దీవులకు బదులుగా లక్షద్వీప్‌ను పర్యాటక లక్ష్యంగా ఎంచుకుందామనే ప్రచారమూ ఊపందుకున్నది. ఆ దేశ మంత్రుల వివాదాస్పద వ్యాఖ్యలతో టూరిజం మీద దెబ్బపడటాన్ని అక్కడి ప్రభుత్వం ఏ మాత్రం ఆహ్వానించదనేది తెలిసిందే.అయితే, మాల్దీవులతో భారత్‌కు ఇదే మొదటి తగాదా కాదు. కొన్నేండ్లుగా రాజకీయ అస్థిరతతో సతమతమవుతున్న ఈ దీవుల దేశం ఇటీవలి కాలంలో చైనా ప్రభావంలోకి వెళ్లింది. చైనా విస్తరణవాద ప్రణాళికలో పావుగా మారింది. చైనా అనుకూలవాదిగా పేరున్న మహమ్మద్ ముయిజు నవంబర్‌లో అధ్యక్షుడిగా ఎన్నికైన రెండో రోజు నుంచే భారత వ్యతిరేక నిర్ణయాలతో సంచలనం సృష్టించారు. మాల్దీవుల్లో ఉన్న భారత బలగాలు వెనక్కి వెళ్లాలని ఆదేశించారు.చైనాకు అనుకూలంగా వ్యవహరిస్తున్న మాల్దీవులను దెబ్బకొట్టేందుకు భారత్ అనుసరిస్తున్న వ్యూహంలో భాగంగానే ప్రధాని మోదీ లక్షద్వీప్‌లో పర్యటించారని అంటున్నారు. ఈ నేపథ్యంలో మాల్దీవుల పాలక ఎంపీలు, మంత్రులు ప్రధాని పర్యటనపై, భారతీయ సంస్కృతిపై అక్కసు వెళ్లగక్కారు. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన పోస్టులు పెట్టారు. భారతీయులు మాల్దీవులకు వెళ్లవద్దని సెలబ్రిటీలు కూడా పిలుపునివ్వడం విశేషం. అటు ఢిల్లీలోని మాల్దీవుల రాయబారిని భారత విదేశాంగ శాఖ పిలిపించి మందలించింది. ఎంపీలు, డిప్యూటీ మంత్రుల వ్యాఖ్యలపై భారతీయులతో పాటు మాల్దీవుల విపక్ష పార్టీలు కూడా మండిపడ్డాయి. ఈ వివాదం రాజుకుంటున్న నేపథ్యంలో అధ్యక్షుడు ముయిజు చైనాకు ఐదు రోజుల పర్యటన కోసం బయల్దేరడం కూడా చర్చనీయాంశమైంది. మాల్దీవుల అధ్యక్షుడిగా ఎన్నికైన వ్యక్తి ముందుగా భారత్ పర్యటనకు రావడమనేది ఒకప్పుడు ఆనవాయితీగా ఉండేది. కానీ చైనా విస్తరణవాద ప్రణాళికలో మాల్దీవులు భాగమైపోవడం దౌత్యపరంగా భారత్‌కు ప్రతికూలాంశమే. మంత్రుల తొలగింపు భారత్‌కు కొంత ఉపకరించే అవకాశం ఉన్నప్పటికీ మాల్దీవులను తిరిగి తన వైపు తిప్పుకొనేందుకు ఇది ఏ మేరకు పనికివస్తుందనేది అనుమానమే. చైనా విస్తరణకు అడ్డుకట్ట వేసేందుకు భారత్ దౌత్యపరంగా ఇంకా చేయాల్సింది ఎంతో ఉన్నదని చెప్పక తప్పదు.

# మన నగరం విశ్వవ్యాప్తం

'2023, హైదరాబాద్‌లో రికార్డు స్థాయిలో 32,880 హౌజింగ్ యూనిట్ల అమ్మకాలు జరిగాయని, రెసిడెన్షియల్ లాంచ్‌లు 7 శాతం పెరిగి 46,985 యూనిట్లకు చేరుకున్నాయి. ఇది ఆల్ టైం రికార్డు."ఇండియా రియల్ ఎస్టేట్–రెసిడెన్షియల్, ఆఫీస్ మార్కెట్‌పై నైట్ ఫ్రాంక్ ఇండియా తాజాగా ఓ నివేదిక విడుదల చేసింది. ఈ నివేదిక తెలంగాణ సమాజానికి గర్వకారణం కాగా కేసీఆర్ దార్శనికతకు నిలువెత్తు దర్పణం. ఆరున్నర దశాబ్దాల పరాయి పాలనలో మత కలహాలకు, అస్థిరమైన ప్రభుత్వాలకు, అదుపులో లేని శాంతిభద్రతలకు కేంద్ర బిందువుగా ఉన్న హైదరాబాద్‌ను దేశంలోనే అత్యుత్తమ నివాసయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దడంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చూపిన దార్శనికతను మరువలేం. సాధారణంగా స్థిరమైన ప్రభుత్వం, అంతర్జాతీయ స్థాయి శాంతిభద్రతలు, మెరుగైన వసతులు, విశాలమైన రవాణా వ్యవస్థ, సులభమైన పారిశ్రామిక అనుమతులతో పాటు భవిష్యత్తుపై భరోసా ఉన్న రాష్ట్రాల్లో మాత్రమే బహుళజాతి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిని కనబరుస్తాయి.

అలాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం రాష్ట్ర ప్రగతికి సానుకూలమైన వాతావరణం కల్పించడంతో పాటు ప్రజల భద్రత, రక్షణ విషయంలో రాజీ పడితే, రాష్ట్ర ప్రగతి, ప్రజల అభివృద్ధి, పెట్టుబడుల కల్పన అసాధ్యమనే విషయాన్ని గ్రహించిన సీఎం కేసీఆర్ దేశంలోనే అత్యుత్తమమైన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఆది నుంచి తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ప్రగతి, అభివృద్ధి, పేదరిక నిర్మూలన, రాష్ట్ర పౌరుల రక్షణ, శాంతి భద్రతల పర్యవేక్షణకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారు. అట్లాగే అంతర్జాతీయ పెట్టుబడులను రాబట్టడం, తెలంగాణ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడానికి కూడా అంతే ప్రాధాన్యం ఇచ్చారు.తద్వారా.. ఉమ్మడి రాష్ట్రంలో మత కలహాలకు, ఉగ్ర దాడులకు, దోపిడిదారులకు, ల్యాండ్ మాఫియాకు నిలయమైన తెలంగాణ రాష్ట్ర రాజధాని నగరం కేసీఆర్ సారథ్యంలో పదేండ్లలోనే గంగా, జమునా సమ్మిళిత సంస్కృతికి నిలయంగా మారింది. దీంతోపాటు కాస్మో పాలిటన్ సిటీ నుంచి మెట్రో పాలిటన్ నగరంగా ఎదిగి విశ్వనగరం వైపు వడివడిగా అడుగులు వేస్తూ పారిశ్రామిక, వ్యాపార, సేవా రంగాల్లో అంతర్జాతీయ పెట్టుబడులను, బహుళజాతి సంస్థలను ఆకర్షించింది. మెర్సర్ అనే ఓ అంతర్జాతీయ సంస్థ హైదరాబాద్ నగరాన్ని దేశంలోనే 'సురక్షిత నగరం'గా గుర్తించింది. ఈ ఫలితాల వెనుక కేసీఆర్ దార్శనికత, కేటీఆర్ నిర్విరామ కృషి ఇమిడి ఉన్నవి.ఈ క్రమంలోనే హైదరాబాద్ కేంద్రంగా సాగుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారం 2014కు ముందుతో పోల్చితే సుమారు 50 రెట్లు పెరిగింది. రూ.కోటికి మించి ఖరీదైన ఇండ్ల అమ్మకాలు ఐదేండ్లలో రెట్టింపయ్యాయి. 2018లో మొత్తం అమ్మకాల్లో ఇవి 21 శాతం ఉండగా 2023లో 49 శాతానికి పెరిగాయి. 2022తో 11,632 యూనిట్లతో పోలిస్తే 2023లో 16,086 యూనిట్లకు పెరిగాయి. గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లు(జీసీసీలు) తమ ఐటీ, బ్యాంక్–ఆఫీస్ కార్యకలాపాలను హైదరాబాద్ కేంద్రంగా నిర్వహిస్తుండటంతో 2023లో హైదరాబాద్ ఆఫీసు మార్కెట్‌లో వార్షిక లావాదేవీల్లో 32 శాతం పెరుగుదల నమోదైంది.గతంలో ఒక ప్రాంతాన్ని కేంద్రంగా తీసుకొని కొంత అభివృద్ధి చేశారు. కానీ కేసీఆర్ ఆది నుంచి అభివృద్ధి వికేంద్రీకరణకు నాంది పలకడంతో హైదరాబాద్ నలు దిక్కులా ఐటీ, పారిశ్రామికాభివృద్ధి సాక్షాత్కరిస్తున్నది.తెలంగాణలో బహుళజాతి సంస్థల పెట్టుబడులన్నీ వాస్తవరూపం దాల్చితే.. మరో పది, పదిహేనేండ్ల వరకూ నగరాభివృద్ధికి, రియల్ ఎస్టేట్ వృద్ధికి ఏ



మాత్రం ఢోకా లేదని చెప్పవచ్చు. దేశంలోని ఏ నగరం చూసినా ఏదో సమస్య ఉన్నది. ముఖ్యంగా చెన్నైలో వరదలు, ఢిల్లీ కాలుష్యం.. ఇలా చాలా నగరాల్లో ఏదో ఒక సమస్య ఉన్నది. కానీ హైదరాబాద్‌లో ఎలాంటి సమస్యల్లేవు. అన్నీ బాగున్నాయి. ఐటీ విషయానికి వస్తే గ్రోత్ తగ్గే పరిస్థితి లేదు. ఐటీ గ్రోత్‌లో హైదరాబాద్ నగరం బెంగళూర్‌ను మించిపోయింది.ప్రధానంగా బెంగళూర్, చెన్నై, ముంబై, ఢిల్లీతో పోలిస్తే%ా% మన దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటి. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పారామీటర్లు.. ప్రజలు ఇక్కడికి వచ్చి పనిచేయడానికి, నివసించడానికి, పెట్టుబడులు పెట్టడానికి చక్కని వేదికగా చేశాయి. ఈ నేపథ్యంలో రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ దేశంలోనే రారాజుగా మారింది. అయితే%ా% నూతన ప్రభుత్వం కూడా రియల్ ఎస్టేట్ వృద్ధికి తోడ్పాటునందిస్తేనే భవిష్యత్తులోనూ హైదరాబాద్ కీర్తి మరింత పెరుగుతుంది. లుక్ ఆల్ ది డైరెక్షన్స్ అమలుచేస్తే భవిష్యత్తులో రియల్ రంగం మరింత పుంజుకుంటుంది.

# సల్లని దావోస్‌లో వేడి సవాళ్లు

విశ్వాస పునరుద్ధరణ అనేది దావోస్‌లో ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక 54వ వార్షిక సమావేశాల ప్రధానాంశం. జనవరి 15 నుంచి 19 వరకు జరుగుతున్న ఈ సమావేశాలు విశ్వాస కృషికి సంబంధించిన పారదర్శకత, సుస్థిరత, జవాబుదారీ వంటి మౌలిక సూత్రాలపై దృష్టి సారించేందుకు అవకాశం కల్పిస్తాయి. గ్లోబల్ రిస్క్స్ రిపోర్ట్ 2024 ఈ సంప్రదింపులకు ముఖ్యమైన ప్రాతిపదికగా ఉంటుంది. మంచు కప్పబడిన అందమైన కొండలతో అలరారే దావోస్ పట్టణంలో విశ్వనేతలకు పలు సవాళ్లు స్వాగతం పలుకుతున్నాయి.2023 ఘటనల వైపు ఓసారి తిరిగి చూసుకుంటే సూడాన్ మొదలుకొని గాజా, ఇజ్రాయెల్ వరకు తీవ్రస్థాయి ఘర్షణల మధ్య చిక్కుకున్న




నిస్సహాయ జనాలు, రికార్డుస్థాయి ఉష్ణోగ్రతలు, కరువులు, వరదలు, అడవిమంటల వంటి సమస్యలు ప్రముఖంగా కనిపిస్తా యి. అనేక దేశాల్లో సామాజిక అసమ్మతి రాజుకుంటున్నది. సమాజంలో చీలికలు (తప్పుడు ప్రచారం, దుష్ప్రచారం), హింసాత్మక నిరసనలు, అల్లర్లు, సమ్మెల రూపంలో అవి పదే పదే వార్తలకెక్కడం మనం చూస్తున్నాం. 2024 సంవత్సరంలోకి అడుగు పెడుతున్న వేళ

గ్లోబల్ రిస్క్ పర్సెప్షన్ సర్వే (జీఆర్‌పీఎస్) 2023-24 మన ముందుకువచ్చింది. ఆర్థిక, పర్యావరణ, భౌగోళిక-రాజకీయ సామాజిక, సాంకేతికరంగాలు రాబోయే రోజుల్లో ఎదుర్కోబోయే పలురకాల ముప్పులపై అంచనాల ను అది వెల్లడించింది.


వచ్చే రెండేండ్లలో ప్రపంచ పరిస్థితి ప్రతికూలంగానే ఉంటుందని, పదేండ్లలో అది మరింతగా దిగజారుతుందని హెచ్చరించింది. ప్రపంచ నాయకులు, విస్తృతస్థాయిలో పౌర సమాజానికి ఈ నివేదిక ప్రమాద ఘంటికలను మోగించిందనడంలో ఎలాంటి సందేహం లేదు. విశ్వవ్యాప్త అభిప్రాయ సేకరణ ఆధారంగా రూపొందిన ఈ రిస్క్ నివేదిక వాతావరణ మార్పు, జనా భా మార్పులు, సాంకేతికత, భౌగోళిక రాజకీయాలను ప్రపంచాన్ని 'అస్థిరపరిచే నిర్మాణపరమైన శక్తులు'గా పేర్కొన్నది. నిజానికి ఈ సరికే వీటి ప్రభావం వందల కోట్ల మంది జీవితాలపై పడుతున్నది. అత్యంత ప్రతికూల వాతావరణం, కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా తయారవుతున్న తప్పుడు, దుష్ప్రచారాలు, జీవన వ్యయ సంక్షోభం, సైబర్ దాడులు, సామాజిక–రాజకీయ విభజనలను మనం ఎదుర్కొంటూనే ఉన్నాం.దీర్ఘకాలిక ముప్పుల్లో పర్యావరణ ప్రమాదాలు తమ ఆధిపత్యాన్ని చాటుకుంటున్నా యి. జీఆర్‌పీఎస్ అభిప్రాయ సేకరణలో పాల్గొన్నవారిలో మూడింట రెండొంతుల మంది విషమ వాతావరణ పరిస్థితులను ప్రధాన ముప్పుగా పేర్కొనడం గమనార్హం. 2024లో ఈ సమస్య విశ్వస్థాయిలో సరుకుల సంక్షోభాన్ని తెచ్చిపెట్టవచ్చుని అంటున్నారు. ఎల్‌నినో వల్ల భూ తాపం మరింత పెచ్చరిల్లి ఈ ఏడాది మే వరకు కొనసాగుతుందంటున్నారు. వచ్చే రెండేండ్ల వరకు ఇదే తీవ్రమైన ముప్పుగా ఉంటుంది. గతేడాది ర్యాంకింగ్స్ లాగే అన్నిరకాల పర్యావరణ సమస్యలు దీర్ఘకాలిక ముప్పుగా కొనసాగే పరిస్థితులూ కనిపిస్తున్నాయి.పెరుగుతున్న సామాజిక విభజనలు, అదుపులోకి రాని సాంకేతిక ముప్పులు సత్యంపై ఒత్తిడి తెస్తున్నాయి. వర్తమానంలో, అలాగే రెండేండ్ల వ్యవధిలోనూ, దీర్ఘకాలికంగానూ ప్రపంచం ఎదుర్కోబోయే మూడు అగ్రస్థాయి ముప్పుల్లో ఇది కూడా ఉంది. దీంతోపాటే సామాజిక విభజన, ఆర్థిక పతనం అనేవి పరస్పర ఆధారితంగానూ, తద్వారా ప్రభావశాలి ముప్పులుగానూ గుర్తింపబడుతున్నాయి. అనే క ఇతర ముప్పులకు ఇవి చోదకశక్తులుగా పనిచేస్తాయి. అదే సమయంలో పర్యవసానాలుగానూ ఉండొచ్చు. ప్రజా ప్రయోజనాలు కాకుండా వాణిజ్యపరమైన ప్రోత్సాహకాలు, భౌగోళిక రాజకీయ అవసరాలు కృత్రిమ మేధ, ఇతర అధునాతన సాంకేతికత అభివృద్ధిలో ప్రాథమిక అంశాలుగా కొనసాగితే అధిక ఆదాయ, అల్పాదాయ దేశాల మధ్య డిజిటల్ అగాథం తీవ్రమైపోతుంది. దీనివల్ల సంబంధిత ప్రయోజనాల పంపిణీలో తీవ్ర వ్యత్యాసాలు ఏర్పడి ఆర్థిక ఉత్పాదకత, రుణాలు, వాతావరణం, విద్య, ఆరోగ్య సంరక్షణపై ప్రభావం పడుతుంది.తప్పుడు సమాచారం, దుష్ప్రచారం వచ్చే రెండేండ్లలో తీవ్రమైన ముప్పుగా ముందుకువచ్చింది. స్వదేశీ, విదేశీ శక్తులు సామాజిక, రాజకీయ చీలికలను మరింతగా పెంచేందుకు దీన్ని ఉపయోగించుకునే అవకాశాలున్నాయి. ఇండి యా, బంగ్లాదేశ్, ఇండోనేషియా, మెక్సికో, పాకిస్థాన్, బ్రిటన్‌తో సహా పలు దేశాల్లో ఈ ఏడాది ఎన్నికలు జరుగుతున్నాయని రిస్క్ నివేదిక ప్రత్యేకంగా ప్రస్తావించింది. వీటిలో 300 కోట్ల మంది తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. తప్పుడు ప్రచారాలు వాటి పంపిణీకి ఉపయోగించే సాధనాల వల్ల ఎన్నికైన ప్రభుత్వాల చట్టబద్ధత ప్రశ్నార్థకమవుతుందని ఆ నివేదిక హెచ్చరించింది. దీనివల్ల తలెత్తే అసమ్మతి హింసాత్మక ఆందోళనలు, విద్వేష నేరాలు మొదలుకొని పౌర సంఘర్షణ, ఉగ్రవాదం దాకా రకరకాల రూపాల్లో వ్యక్తం కావచ్చు.ఎన్నికల పరిధికి వెలుపల వాస్తవ సంబంధ భావనల్లో కూడా మరింతగా చీలికలు ఏర్పడవచ్చు. ప్రజారోగ్యం మొదలుకొని సామాజిక న్యాయం వరకు వివిధ అంశాలపై జరిగే ప్రజాచర్చలోనికీ ఈ చీలిక దూరిపోయే అవకాశం ఉంటుంది. సత్యాన్ని వెనుకతట్టు పట్టించడం జరిగితే స్వదేశీయంగా జనాభిప్రాయాన్ని నియంత్రించే ప్రచారం, సెన్సార్ ముప్పులు కూడా పెరుగుతాయని నివేదిక తెలిపింది. దుష్ప్రచార సమస్యకు ప్రతిస్పందనగా ప్రభుత్వాలు తాము నిర్ధారించుకున్న సత్యం ఆధారంగా సమాచార నియంత్రణకు మరింతగా అధికారాలను సంతరించుకునే ప్రమాదమూ ఉంటుందని గుర్తుచేసింది. 2024 అంచనాల్లో జీవన వ్యయ సంక్షోభం ప్రధానమైన ఆందోళనల్లో ఒకటిగా కొనసాగుతున్నది. ముఖ్యంగా అల్పాదాయ, మధ్యాదాయ వర్గాల ప్రజలపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. బలహీనమైన ఆర్థిక వ్యవస్థలపై ఇది తీవ్రమైన ఆర్థిక ఒత్తిడి కలిగిస్తుంది. ధరల పెరుగుదల, ఆర్థిక కుంగుబాటు రెండేండ్ల కాలంలో పది రిస్క్ ర్యాంకింగ్‌లలో స్థానం సంపాదించుకున్నాయి. సమీప భవిష్యత్తులో ఈ పరిస్థితి మారే సూచనలూ కనిపించడం లేదు. సరఫరా సంబంధం ధరల పరిస్థితిపై రాబోయే రెండేండ్ల పాటు ఎల్‌నినో మొదలుకొని యుద్ధాల దాకా పలు ఒత్తిడులు కొనసాగుతాయి. వడ్డీ రేట్లు సాపేక్షంగా పైస్థాయిలోనే కొనసాగితే చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, రుణవలయంలో చిక్కుకున్న దేశాలు ఎక్కువగా ప్రభావితం అవుతాయి. దీనివల్ల ఆర్థిక అస్థిరతలు ఏర్పడుతాయని నివేదిక అంచనా వేసింది.భవిష్యత్తులో ఏర్పడే పరిపాలనాపరమైన సవాళ్లు అంతర్జాతీయ రం గంలో వివిధ అధికార కేంద్రాల మధ్య, అలాగే ఉత్తరార్ధ, దక్షిణార్ధ దేశాల మధ్య దూరాన్ని మరింతగా పెంచే అవకాశం ఉంటుంది. దీనివల్ల అంతర్జాతీయ యంత్రాంగాలు స్తంభించిపోయి ప్రధాన శక్తుల ఏకాగ్రత, వనరులను తక్షణ ప్రపంచ సమస్యల నుంచి మళ్లించాల్సి రావచ్చు. రాజ్య దుర్బలత చోదకంగా, ఉత్పాదకంగా యుద్ధం ఓ అగ్రస్థాయి ముప్పుగా ముందుకువచ్చింది. ఇది రెండేండ్లు కొనసాగే సూచనలున్నాయి.అంతిమంగా, చీలికలైపోయిన, కల్లోలిత ప్రపంచంలో దేశల మధ్య సహకారం అనేది తీవ్ర ఒత్తిడికి గురవుతుంది. రాబోయే దశాబ్ద కాలం గణనీయమైన మార్పులకు వేదిక కాబోతున్నది. మన సర్దుబాట్ల సామర్థ్యం గరిష్ఠ స్థాయిలో పరీక్షకు గురవుతుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రపంచ ముప్పులపై అవసరమైన చర్యలు తీసుకొని, విశ్వాస పునరుద్ధరణ దిశగా అడుగులు వేయడం అనేది ప్రపం చ దేశాధినేతలకు, పౌర సమాజానికీ తీవ్రమైన సవాలుగా ఉంటుందని చెప్పవచ్చు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA




# ఓవర్సీస్‌లో 'హనుమాన్' రికార్డులు

సంక్రాంతి బరిలో ప్రేక్షకుల ముందుకొచ్చిన 'హనుమాన్' చిత్రం ప్రపంచవ్యాప్తంగా రికార్డు స్థాయి వసూళ్లతో దూసుకుపోతున్నది. తేజ సజ్జా కథానాయకుడిగా ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం నాలుగు రోజుల్లోనే వందకోట్ల మైలురాయిని దాటింది. ఇక విదేశాల్లో సైతం ఈ సినిమా రికార్డు కలెక్షన్లను రాబడుతున్నది. ఉత్తర అమెరికాలో 3 మిలియన్ల డాలర్ల వసూళ్లను దాటింది. అక్కడ మొదటి వారాంతంలో ఆర్‌ఆర్‌ఆర్, బాహుబలి, సలార్ రికార్డులను దాటేయడం విశేషం. అమెరికాలో లాంగ్‌రన్‌లో ఈ చిత్రం 5 మిలియన్ డాలర్ల వసూళ్లను దాటొచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. చిన్న సినిమాగా విడుదలైన ఈ చిత్రం అనూహ్య వసూళ్లతో సంక్రాంతి విజేతగా నిలిచిందని విశ్లేషకులు చెబుతున్నారు. భారతీయ తొలి ఒరిజినల్ సూపర్ హీరో ఫిల్మ్‌గా 'హనుమాన్'కు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు.



# అతడే నా సర్వస్వం

బాలీవుడ్ నిర్మాత జాకీ భగ్నానీతో అగ్ర కథానాయిక రకుల్‌ప్రీత్‌సింగ్ గత కొన్నేళ్లుగా ప్రేమాయణం సాగిస్తున్న విషయం తెలిసిందే. ఈ జంట ఫిబ్రవరిలో పెళ్లిపీటలెక్కనున్నట్లు వార్తలొస్తున్నాయి. ఇటీవలకాలంలో ప్రేమికులిద్దరూ కలిసి పలు





దేవాలయాల సందర్శన చేస్తున్నారు. ఈ ఫొటోలను జాకీ భగ్నానీ తన సోషల్‌మీడియా ఖాతాల్లో పోస్ట్ చేస్తున్నారు. దీంతో వీరి పెళ్లి వార్తలకు మరింత బలం చేకూరినట్లయింది. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో పెళ్లి వార్తలపై రకుల్‌ప్రీత్‌సింగ్ స్పందించింది. 'ప్రతి ఒక్కరూ జీవితంలోని ఏదో ఒక దశలో మనసుకు నచ్చిన వారిని ఎంపిక చేసుకుంటారు. అది చాలా సహజం. నేను ఎన్నో ఏళ్లు ఒంటరి జీవితాన్ని గడిపాను. జాకీ నా జీవితంలోకి ప్రవేశించిన తర్వాత ఎన్నో మార్పులొచ్చాయి. అతనే నా సర్వస్వంగా మారిపోయాడు. ఇద్దరం ఇండస్ట్రీ వ్యక్తులం కావడం వల్ల ఒకరినొకరం బాగా అర్థం చేసుకున్నాం. మా ఇద్దరి అభిరుచులు కూడా ఒకేలా ఉంటాయి. మేమిద్దరం ఫిట్‌నెస్‌ను ఎంతగానో ఇష్టపడతాం. షూటింగ్ బిజీ వల్ల ఇద్దరం కలిసి గడిపే సమయం చాలా తక్కువ. అప్పుడు కేవలం వ్యక్తిగత విషయాలు మాత్రమే మాట్లాడుకుంటాం' అని చెప్పింది.

# ప్రేమ పయనంలో..

తెలుగమ్మాయి సుమయ రెడ్డి కథానాయికగా నటిస్తున్న చిత్రం 'డియర్ ఉమ'. ఈ సినిమాకు ఆమె కథనందించడంతో పాటు నిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నది. సాయి రాజేష్ మహాదేవ్ దర్శకుడు. పృథ్వీ అంబర్ హీరోగా నటిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది. దర్శకుడు మాట్లాడుతూ 'ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైన్ ఇది. ఫ్యామిలీ సెంటిమెంట్, కామెడీ అంశాతో ఆకట్టుకుంటుంది. ప్రేమ ప్రయాణంలో ఓ జంటకు ఎదురైన అందమైన అనుభూతులకు దర్పణంలా ఉంటుంది. అంతర్లీనంగా చక్కటి సందేశాన్నిస్తుంది' అన్నారు. కమల్ కామరాజు, సప్తగిరి, అజయ్‌ఘోష్, ఆమని, రాజీవ్ కనకాల తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: రాజ్ తోట, సంగీతం: రధన్, నిర్మాణ సంస్థ: సుమ చిత్ర ఆర్ట్స్, దర్శకత్వం: సాయిరాజేష్ మహాదేవ్.



# సీపీఎం నాయకులు కొమ్మూరి ప్రతాపరెడ్డి పై విమర్శలు చేయడం మానుకోవాలి



**చేర్యాల,జనవరి 17 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు మాట్లాడుతూ,చేర్యాల పెద్ద చెరువు కట్ట సుందరీకరణ పనులను గత ప్రభుత్వ నిర్లక్ష్యం చేసిన విషయం ప్రజలందరికి తెలిసిన విషయమేనని,మరి అభివృద్ధి చేయడానికి జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ముందుకు వస్తే విమర్శలు ఎందుకు చేస్తున్నారో సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి సమాధానం చెప్పాలన్నారు.రాజకీయంగా ఎదుర్కోలేక పల్లా రాజేశ్వర్ రెడ్డితో కుమ్మక్కై మా నాయకుని పైన చౌకబారు విమర్శలు చేయడం మాని నియోజకవర్గ అభివృద్ధిలో మాతో పాటు భాగస్వామ్యం కావాలని కోరుతున్నామన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా జనగాం నియోజకవవర్గ అభివృద్ధికి ప్రతాప్ రెడ్డి కృషి చేస్తుంటే జీర్ణించుకోలేక ప్రజల్లో తమ ఉనికిని చాటుకోవడానికి మీరు చేస్తున్న చిల్లర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, మీరు ఎన్ని విమర్శలు చేసినా జనగామ నియోజకవర్గ అభివృద్ధి భాధ్యత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి దేనని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు తుమ్మలపల్లి సంజీవులు,మంజే మల్లేశం,కాశెట్టి ఉపేందర్, సనాది భాస్కర్, ముస్త్యాల దామోదర్,దాసరి శ్రీకాంత్, రాములు, నాగరాజు, రమేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి దీక్షతో పలువురి లో మార్పు

**రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్**



**సూర్యాపేట / అక్షిత :ప్రతినిధి**

అయ్యప్ప స్వామి మాల ధరించి మండల కాలం దీక్షను పూర్తి చేసుకొని ఇరుముడితో శబరిమలకెళ్తున్న భక్తులకు రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని అయ్యప్ప స్వామి దేవాలయం లో పట్టణానికి చెందిన బడుగుల యశ్వంత్ స్వామి, తో పాటు భూపతి శ్రీనివాస్ స్వామి, శేషగాని శ్రీనివాస్ స్వామి ల ఇరుముడి మహోత్సవం లొ ఆయన పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కఠోర మైన నియమాలు ఉన్న అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టి మండల కాలం పాటు దీక్షను కొనసాగించి శబరిమల లోని అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. అయ్యప్ప దీక్షతో పలువురులో మార్పు వచ్చి,తద్వారా భక్తి భావం పెరుగుతుందన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో బీమారం సర్పంచ్ బడుగుల శ్రీనివాస్ యాదవ్,అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రంగు ముత్యరాజు, పి ఆర్ టి యు నాయకులు గుండేటి లక్ష్మణ్ రావు, కైరంకొండ రమేష్ , అయ్యప్ప స్వామి భక్తులు సందీప్, దేవయ్య, భూపతి లింగయ్య, రాఘవ శెట్టి,ఆలయ పూజారులు సతీష్ శర్మ, కోటి శర్మ,తోపాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# బాధితురాలికి ఎమ్మెల్యే 3 లక్షల చెక్కు అందజేత:

**అక్షిత, చిట్యాల**



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన సుమలత మెదడు ఆపరేషన్ నిమిత్తం వైద్య ఖర్చుల నిమిత్తం 3 లక్షల రూపాయల ఎల్ఓసిని బుధవారం నకరికల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి వర్గాల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి జలంధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా పోలీస్ కమిషనర్ను కలిసిన ఆలయ చైర్మన్ లక్ష్మారెడ్డి



చేర్యాల( కొమురవెల్లి), జనవరి 17 అక్షిత ప్రతినిధి:సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ బి అనురాధ ను కొమురవెల్లి ఆలయ చైర్మన్ లక్ష్మారెడ్డి మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఏ బాలాజీ లు మర్యాదపూర్వకంగా కలిసి మల్లికార్జున స్వామి ఫోటో మేమెంటోను అందించినారు. అనంతరం సిపితో చైర్మన్ మాట్లాడుతూ ఆదివారం 21 తేదీ మొదటివారం సందర్భంగా, ఏప్రిల్ 8వ తేదీ వరకు జరుగు బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు రక్షణ శాఖ ఏర్పాట్ల పై చర్చించడం జరిగింది. ఈ విషయాలపై సిపి స్పందిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలుపుతూ, బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వయంగా నేను కూడా జాతర ఏర్పాట్లపై పరిశీలించి కొమురవెల్లిని సందర్శిస్తానని తెలిపారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వడ్డేపల్లి ...



## ఫతేనగర్ లో గోశాలను ప్రారంభించిన రాజేశ్వరరావు



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు బిజెపి ఆధ్వర్యంలో గతంలో కూకట్పల్లి నియోజకవర్గం లో చేపట్టిన పాదయాత్రలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు.తన సొంత నిధులతో ఫతేనగర్ డివిజన్ లోని దిన్ దయాళ్ నగర్ లో గల పంచముఖి హనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన గోశాలను బుధవారం రాజేశ్వర్ రావు ప్రారంభించారు. గతంలో ఫతే నగర్ డివిజన్ లో బీజేపీ భరోసా యాత్ర నిర్వహిస్తున్న సమయంలో దిన్ దయాళ్ నగర్ కాలనీవాసులు, ఆలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావుని గోశాల నిర్మాణానికి తనవంతు సహకారం అందించాలని కోరారు. గోశాల నిర్మాణానికి అయ్యే వ్యయాన్ని పూర్తిగా తానే అందిస్తానని తెలిపి ఇచ్చిన మాట ప్రకారం నిర్మాణం పూర్తి చేశారు. బుధవారం వేదపండితుల ఆధ్వర్యంలో గోశాలను ప్రారంభించిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గం ప్రజలకు సుపరిచితుడైన తన తండ్రి వడ్డేపల్లి నర్సింగ్ రావు జ్ఞాపకార్థం ఈ గోశాలను నిర్మించినట్లు తెలిపారు. గోమాతకు సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని, ప్రతి ఒక్కరూ గోమాతను పూజించాలని సకల దేవతల స్వరూపమైన గోమాతను ప్రతి ఒక్కరూ రక్షించాలని పేర్కొన్నారు. అనంతరం అన్నదానంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆలయ కమిటీ నిర్వాహకులు సాయిలు యాదవ్,శ్రీనివాస్ యాదవ్, కుమార్ గౌడ్,అశోక్ కుమార్, భవానీ నగేష్, విజయ్ భాస్కర్ రెడ్డి, మీనా,మల్లేశ్ యాదవ్, మల్లేశ్, దుర్గయ్య,రాజేశ్ రెడ్డి, వెంకటేశ్,శ్రీనివాస్ యాదవ్, శ్రీకాంత్, రాజేందర్ రెడ్డి, శివ యాదవ్, సంపత్ యాదవ్,మహేశ్ యాదవ్,మురళి యాదవ్, మాణిక్యం యాదవ్,పవన్ యాదవ్, హేమంత్,ప్రభు యాదవ్, సాయిరాం,లక్ష్మణ రెడ్డి, యాదగిరి, సంజీవ్,దుర్గ ప్రసాద్,కృష్ణా రెడ్డి, దేవా, బీజేపీ నాయకులు కంచి మహేందర్,ఉదయ్ కుమార్, రామ్మోహన్, సతీష్,యాదగిరి, తులసి రామ్, మనోజ్, అరవింద్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య...

**బిఆర్ఎస్ కార్యకర్త దారుణానికి పాల్పడడం విచారకరం...**

**ఓయూ జేఏసీ నేత దరువు అంజన్న**



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ తొలి దశ ఉద్యమ నేత, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య అని, బిఆర్ఎస్ కార్యకర్త ఈ దారుణానికి ఒడిగట్టడం మరి విడ్డూరంగా ఉందని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నేత,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దరువు అంజన్న పేర్కొన్నారు.శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ వద్ద ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని మంగళవారం గోవింద్ అనే వ్యక్తి ధ్వంసం చేసిన విషయాన్ని తెలుసుకొని బుధవారం స్థానిక నాయకులు, జేఏసీ నేతలతో కలిసి దరువు అంజన్న సంఘటన స్థలానికి చేరుకొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాతిపితగా పిలవబడే ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలం నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా కొనసాగుతున్న గోవింద్ కన్నం రెడ్డి అనే వ్యక్తి మద్యంమత్తులో బండరాయితో విగ్రహాన్ని ధ్వంసం చేయగా ఈ సంఘటనకు సంబంధించి స్థానిక కార్పొరేటర్, బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై బురద జల్లడం ఎంతవరకు సమంజసమన్నారు.స్థానికంగా జరిగిన ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ ప్రొఫెసర్ జయశంకర్ నూతన విగ్రహాన్ని వారం రోజుల్లో ఇదే చోట ఏర్పాటుచేసి ఆవిష్కరిస్తామని ఈ సందర్భంగా దరువు అంజన్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఆర్కే దయాసాగర్,సిహెచ్ సంజీవరావు,బీసీ నేత తేళ్ళ హరికృష్ణ, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మారెళ్ళ శ్రీనివాస్, స్థానిక కాంగ్రెస్ నాయకులు పట్వారి శేషు వెంకటేష్ నారాయణ రఫీక్ గూడ కిష్టారెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక



**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని బుధవారం ఎలక్షన్ పద్ధతిలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లాచైర్మన్ మామిడి శ్యామ్ సన్ గృహంలో నిర్వహించారు. ఎలక్షన్ కమిటీ చైర్మన్ సాయిని జాకబ్, జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ క్రిస్టియన్ మైనార్టీ నాయకులు పూర్ణ శశికాంత్ సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షుడు మీసాల గోవర్ధన్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. సూర్యాపేట లో పాస్టర్ ఫెలోషిప్ నాటినుండినేటి వరకు ఓటింగ్ ప్రకారంగా ఎన్నికలు నిర్వహించటం ఇదే మొదటిసారి అని సీనియర్ పాస్టర్లుతెలిపారు.ఈ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షగ. సీనియర్ పాస్టర్లు జలగం డేవిడ్ రాజు. ప్రధాన కార్యదర్శి కరుణాకర్. . సీనియర్ పాస్టర్ రమేష్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన కమిటీని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సీనియర్ పాస్టర్లు అభినందించారు.నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి తమకు ఓట్లు వేసి గెలిపించిన జిల్లా కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ జిల్లా చైర్మన్ మామిడి సామ్సన, జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ ,బిషప్ డాక్టర్ సుదర్శన్, ఎలక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ సాయిని జాకబ్, గౌరవ అధ్యక్షులు రెవ డాక్టర్ ఎం ప్రభుదాస్,గౌరవ సలహాదారు గా ఫాదర్ మరిఅన్న, జోహార్ పాల్,డి పౌల్ ,బ్రదర్ మీసాల ప్రభుదాస్, రేవ. డాక్టర్ లాజరస్, నియోజకవర్గ అధ్యక్షుడు మీసాల గోవర్ధన్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రేవ జలగం డేవిడ్ రాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ సామ్యూల్ కిరణ్, వైస్ ప్రెసిడెంట్ రెవ బొడ్డు ముత్తాయి, కోక ఏసురత్నం, ప్రధాన కార్యదర్శి రేవ. కే.కరుణాకర్, జాయింట్ కార్యదర్శి పాస్టర్ ఎజ్రా, కోశాధికారి జె వై వి రమేష్ బాబు, మీడియా కన్వీనర్ ఫాస్టర్ ఎం ఏసు పాదం, కో కన్వీనర్ కే యేసు రాజు తదితరులను పాల్గొన్నారు.

# విలేజ్ ఆర్గానిక్ కిచెన్ హెూటల్ ని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి



**అక్షిత, చిట్యాల**

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామ శివారులో జాతీయ రహదారి 65 పై నిర్మించిన నూతనంగా విలేజ్ ఆర్గానిక్ కిచెన్ హెూటల్ ని బుధవారం రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నకరికల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం తో కలిసి ప్రారంభించారు అనంతరం హెూటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపి నాణ్యమైన వంటకాలను సరసమైన ధరలకు అందించి వినియోగదారుల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# అక్షిత అక్షరం... ప్రజాపక్షం... అభిలాష అభినవ్ ఐఏఎస్.

**కూకట్ పల్లి,అక్షిత ప్రతినిధి :**

అక్షిత అక్షరం... ప్రజాపక్షంలా పరిడవిల్లుతుందని కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ఐఏఎస్ అన్నారు. బుధవారం అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక 2024 క్యాలెండర్ ను కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. వివిధ ప్రధాన స్రవంతి కల్గిన పత్రికల్లో విశిష్ట సేవలందించిన అనుభవంతో చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి సారథ్యంలో గత పదిహేనేళ్లుగా అక్షిత అక్షర సమరం మోగిస్తుందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా అక్షిత అక్షర యజ్ఞం సాగిస్తుందన్నారు.నిజాలను నిర్భయంగా... స్వేచ్ఛగా రాస్తూ ప్రజల సమస్యలకు వాస్తవ దర్పణం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఓసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.భాస్కర్ రెడ్డి,మల్లికార్జున్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# అక్షిత అక్షరం... ప్రజాపక్షం... అరికేపూడి గాంధీ

**కూకట్ పల్లి,అక్షిత ప్రతినిధి :**

అక్షిత అక్షరం... ప్రజాపక్షంలా పరిడవిల్లుతుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ అన్నారు. బుధవారం అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. వివిధ ప్రధాన స్రవంతి కల్గిన పత్రికల్లో విశిష్ట సేవలందించిన అనుభవంతో చీఫ్ ఎడిటర్ దాస్ మాతంగి సారథ్యంలో గత పదిహేనేళ్లుగా అక్షిత అక్షర సమరం మోగిస్తుందన్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించే వేదికగా అక్షిత అక్షర యజ్ఞం సాగిస్తుందన్నారు. నిజాలను నిర్భయంగా... స్వేచ్ఛగా రాస్తూ ప్రజల సమస్యలకు వాస్తవ దర్పణం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

గురువారం, 18 జనవరి 2024 పేజీలు : 8

## సుధా కోపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ సేవలు విస్తృతం



వార్త 8లో

# పేదలకు మెరుగైన వైద్యం

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్గొండ, అక్షిత ప్రతినిధి :

నల్గొండ వైద్య కళాశాలలో రోగులకు వైద్య సేవలు అందించేలా అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు రాష్ట్ర ఆర్ బి శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి లో క్రిటికల్ కేర్ బ్లాక్ భవనానికి భూమి పూజ చేసిన అనంతరం మెడికల్ కళాశాలలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా ప్రభుత్వ ఆసు పత్రి సూపరిం డెంట్,విద్యుత్ శాఖ అధికా రులతో వైద్య కళాశాలలో సౌకర్యాలు, సమస్యల పై సమీక్షించి అధికా రులకు ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ కళాశాల నూతన భవన నిర్మాణం పనులపై సమీ క్షించి నిర్మాణ పనులు వేగవంతం చేయా లని అధికారులను ఆయన ఆదేశిం చారు. మెడికల్ కళాశాలకు కావలసిన వైద్య పరికరాలు,మౌలిక సదుపాయాలు ఫిబ్రవరి నెలాఖరు లోగా ఏర్పాటు చేయా లని ఆయన ఆదేశించారు. మెడికల్ కళాశా లలో ఈ లైబ్రరీ కోసం..మిగతా 4లో





## రోహిత్ వేముల ఒక స్ఫూర్తి కెరటం

కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి
పాలడుగు నాగార్జున
తెలంగాణ విద్యావంతుల
వేదిక రాష్ట్ర నాయకులు
పందుల సైదులు

వార్త 2లో



## కాంగ్రెస్‌లో చేరిన నెల్లూరి వీరభద్రం

వార్త 8లో



## జిల్లా రవాణా శాఖ అధికారిగా మహ్మద్ గౌస్ పాషా భాధ్యతలు

వార్త 8లో

## పార్లమెంట్ టికెట్ ఎన్ఆర్ఐ ప్రవీణ్‌కు కేటాయించాలి...మంత్రి కొండా సురేఖ కు వినతి

వరంగల్, అక్షిత బ్యూరో:

మాజీ ఎంపీటీసీ చింత ప్రకాష్ కుమారుడు చింత ప్రవీణ్ కుమార్ ఎన్ఆర్ఐ కి వరంగల్ పార్లమెంట్ టికెట్ కేటాయించాలని వరంగల్ జిల్లా పార్లమెంట్ ఇంఛార్జి,రాష్ట్ర మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం అందజేశారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఎంపీ టికెట్ విషయమై తమ అభ్యర్థన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెలతానన్నారు. ఈ కార్యక్రమంలో కన్నాల రవికుమార్, మాచర్ల రమేష్, నాంపల్లి యాదగిరి, గాదె నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# పత్రికలు సమాజహిత సూచికలు

## రాష్ట్ర తహశీల్దార్ల సంఘం అసోసియేట్ అధ్యక్షుడు, వరంగల్ తహశీల్దార్ మొహమ్మద్ ఇక్బాల్



వరంగల్, అక్షిత బ్యూరో :

పత్రికలు సమాజ హిత సూచికలని రాష్ట్ర తహశీల్దార్ల సంఘం అసోసియేట్ అధ్యక్షుడు, వరంగల్ తహశీల్దార్ మొహమ్మద్ ఇక్బాల్ అన్నారు. బుధవారం స్థానికంగా అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక...మిగతా 2లో



## అక్షిత క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎం.విఠల్.

వార్త 8లో

# రోహిత్ వేముల ఒక స్పూర్తి కెరటం

## కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున

## తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు పందుల సైదులు



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

దేశ అత్యున్నత విశ్వవిద్యాలయంలో వివక్షతలకు ఎదురొడ్డి నిలిచిన అత్యున్నత ఉద్యమ కెరటం రోహిత్ వేముల అని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున,తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు పందుల సైదులు కొనియాడారు.భారత సమాజంలో నెలకొన్న టువంటి అంతరాలు, వివక్షతలే వేముల రోహిత్ ఆత్మహత్య కు కారణమని అంతర్జాతీయ స్థాయిలో పౌర సమాజం వెలుగెత్తి చాటిందన్నారు.బుధవారం నల్లగొండ పట్టణంలోని స్థానిక అమరవీరుల స్తూపం వద్ద కెవిపిఎస్,విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో వేముల రోహిత్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున,పందుల సైదులు మాట్లాడుతూ వేముల రోహిత్ ని స్మరించుకోవడం అంటే మనువాదం ని కూకటివేళ్లతో పెకలించడేమనని వారన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మతోన్మా దులు సృష్టించిన వివక్షత అసమానతలే వేముల రోహిత్ ఆత్మహత్యకు కారణమయ్యాయని అలాంటి దాన్ని పెంచి పోషిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత సభ్య సమాజం పైన ఉందన్నారు.ఉన్నత విశ్వవిద్యాలయాల్లో తిష్టవేసిన అమానుష కులవివక్ష కారణంగా ప్రాణాలొదిలిన రోహిత్ చావుకు కారకులయిన మనువాదులను శిక్షించాలంటూ దేశవ్యాప్తంగా ఉద్యమాలు చెలరేగినా.. నేటికీ రోహిత్‌కు న్యాయం దక్కలేదన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కరడుగట్టిన మనువాదుల కనుసన్నల్లో నడుస్తున్నద న్నారు.రోహిత్ దళితుడనే కారనంగానే నానా విదాల కులవివక్షకు గురిచేసి, హింసించి చివరకు ఆత్మహత్యకు పూనుకునేలా చేసిన మనువాదులను రక్షించడానికి పూనుకున్నారన్నారు. రోహిత్ ఆత్మహత్యకు ఒడిగట్టింది తెలంగాణ గడ్డపై కాబట్టి నిష్పక్షపాతంగా విచారణ జరిపి దోషులెవరో తేల్చాల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నదన్నారు.వేముల రోహిత్ కేసులో దోషులను తేల్చాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.యూనివర్సిటీలో అశాంతికి కారకుడైన వీసీ అప్పారావును తొలగించాలంటూ కేంద్రానికి సిఫార్సు చేస్తానంటూ అసెంబ్లీ వేదికగా హామీనిచ్చిన కేసీఆర్ ఆ తర్వాత ఆ హామీని గాలికొదిలే శారు అన్నారు. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కౌన్సిల్ తన 31వ సమావేశంలో రోహిత్‌కు న్యాయం దక్కేలా చర్యలు తీసుకోవాలంటూ భారత ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించింది. రోహిత్ ఆత్మహత్య దేశవ్యాప్తంగా ఎంతో మంది యువతీ యువకులను తట్టిలేపి... అమానవీయ కుల వ్యవస్థను వదిలించుకునే దిశలో ఉద్యమించేట్టు చేసింది. గతాన్ని మించిన స్థాయిలో నేడు ఐక్యతను, పోరాట పటిమను ప్రదర్శిస్తూ దేశంలోని దళిత, బహుజన, వామపక్ష శ్రేణులు ఉద్యమిస్తున్నాయి. ఈ పరిణామాలన్నీ వేముల రోహిత్ త్యాగం వృధాగా పోలేదన్న సత్యాన్ని నిరూపిస్తున్నాయి.ఈ ఐక్య పోరాటంలో రోహిత్ సజీవుడై వున్నాడని వారన్నారు.ఈ వర్ధంతి కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు,గాదె నర్సింహ్మ,సామాజిక కార్యకర్తలు భట్టు నవీన్, పోతేపాక నవీన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పందిరి ఫౌండేషన్ సెక్రటరీగా ఇమ్మడి సతీష్ నియామకం

## ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి





**కోదాడ అక్షిత ప్రతినిధి**

బుధవారం స్థానిక కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి, గౌరవ సలహాదారులు ఎస్ ఎస్ రావు సమక్షం లో పందిరి ఫౌండేషన్ సెక్రటరీ గా ఎన్ఆర్ఐ ఇమ్మడి సతీష్ ని నియమించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సతీష్ ని శాలువాలు, పూల బొకేలతో ఘనం గా సన్మానించి ఆహ్వానించటం జరిగింది.ఈ సందర్భముగా ఇమ్మడి సతీష్ మాట్లాడుతూ గురువులు నెలకొల్పిన ఒక ఫౌండేషన్ కి సెక్రటరీగా ఉండటం తన అదృష్టమని, సేవా కార్యక్రమాలతో ఫౌండేషన్ ని జిల్లా, రాష్ట్ర స్థాయిలలో మున్ముందుకు తీసుకువెళ్తామని, బీద వారికి సహాయం చేస్తూ మంచి పేరు తీసుకువస్తానని తెలిపారు.ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి, గౌరవ సలహాదారులు ఎస్ ఎస్ రావు లు మాట్లాడుతూ సతీష్ లాంటి యువ ఎన్ఆర్ఐ లు మాతృభూమి మీద ప్రేమతో ఇక్కడ సేవా కార్యక్రమాలు, మంచి పనులు చేస్తుంటే తమ ఆశీర్వాదం, ప్రోత్సాహం ఎల్లప్పుడు ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు, యువత తమ జీవితం లో సేవకి ప్రముఖ స్థానం ఇవ్వాలని తెలిపారు.

# రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో కేయూ ఫస్ట్ గేట్ ముందు బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో బిల్ల అమరప్రసాద్ రెడ్డి(45) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. దామెరకు చెందిన అమరప్రసాద్‌రెడ్డి తన ద్విచక్ర వాహనంపై పెగడపల్లి డబ్బాల వైపు నుండి కేయూ ఫస్ట్ గేట్ వద్దకు వచ్చి యూ టర్న్ తీసుకుంటున్నాడు. అదే సమయంలో కేయూ ఎక్స్ రోడ్డు నుండి పెగడపల్లి డబ్బాలు వైపు వెళ్తున్న బైకుపై వస్తున్న భూక్యా జయంత్ అనే వ్యక్తి అమరప్రసాద్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందనీ పోలీసులు తెలిపారు.



# పత్రికలు సమాజ హిత సూచికలు

(మొదటి పేజీ తరువాయి)

2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పేరుకుపోతు న్నటువంటి కుళ్ళు, కుతంత్రాలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రభుత్వాలు, సంబంధిత బాధితులను ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ వ్యవస్థలో నాలుగవ ఎస్టేట్ గా (పిల్లర్)గా విలసిల్లు తుందన్నారు. పేద, సామాన్య ప్రజల పక్షాన నిలబడుతూ ఎవరు లేని వారికి సైతం నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్న అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక.. ప్రజా గొంతుకై రెండు తెలుగు రాష్ట్రాల్లో నికార్సైన వార్తలను అందిస్తూ నిజాలను నిర్భయంగా ప్రచురిస్తుందన్నారు. పత్రికా, టివి ఛానల్ యాజమాన్యానికి రిపోర్టర్లకు నూతన సంవత్సర 2024 కాలమానిని ప్రారంభిస్తూ శు భాకాంక్షలు తెలిపారు. అణగారిన వర్గాల గొంతెత్తి సమస్యను చెప్పుకోలేని పేద, మధ్యతరగతి వారి గొంతుకై సంబంధిత శాఖలకు ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు వెలికితీస్తూ ప్రజల కోసం పాటుపడుతున్న అతి కొద్ది పత్రికల్లో అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక,అక్షిత టివి ఛానల్ ప్రధాన భూమిక పోషిస్తున్నాయన్నారు. పత్రిక విలువలకు జర్నలిజానికి నిలువెత్తు నిదర్శనం అక్షిత తెలుగు జాతీయ దినపత్రిక అని అన్నారు. కొన్ని పత్రికలు విలువలకు తిలోదకాలిస్తూ తమకు తోచిన విధంగా వ్యవహరిస్తూ ఉన్నాయని, అటువంటి పత్రికలు మేల్కొని ప్రజా శ్రేయస్సుకు, సమాజాభివృద్ధికి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలువాలని ఆకాంక్షించారు.నిజాలను వెలికితీస్తూ సమాజ చైతన్యానికి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులతో పాటు వరంగల్ అక్షిత బ్యూరో చీఫ్ డాక్టర్ పాలడుగుల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తి 6నెలల జైలు, రూ.3.9లక్షలు పరిహారమీవ్వాలంటూ తీర్పు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

చెల్లని చెక్కు ఇచ్చారన్న ఆరోపణ రుజువు కావడంతో చింత యల్లయ్య అనే వ్యక్తికి 6నెలల జైలు శిక్ష, రూ.3.95లక్షలు పరి హారం చెల్లించాలని స్థానిక మొదటి అదనపు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బిఎస్ఎన్. సుమాబాల బుధవారం తీర్పునిచ్చారు. నల్లగొండ జిల్లా పానగల్లుకు చెందిన చింత యల్లయ్యతన అవ సరాల నిమిత్తం రూ. లక్షలు ఫిబ్రవరి 24, 2018లో వాది తండు నాగేష్ వద్ద అప్పుగా తీసుకుని తిరిగి చెల్లించేందుకు రూ.3లక్షలకు యల్లయ్య చెక్కు ఇచ్చారు. డబ్బుల కోసం నాగేష్ చెక్కు బ్యాంకులో వేయగా యల్లయ్య ఖాతాలో డబ్బులు లేక పోవడంతో చెక్కు బౌన్స్ అయ్యింది. దీంతో బాధితుడు నాగేష్ కోర్టును ఆశ్రయించగా ఇరువైపుల వాదనలు విన్న మేజిస్ట్రేట్ తీర్పునీచ్చారు.

## జయశంకర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**–జిల్లా విశ్వబ్రాహ్మణ యూత్ అధ్యక్షుడు సదానందం**

**చేర్యాల,జనవరి 17 అక్షిత ప్రతినిధి:**

హైదరాబాదులోని ఆల్విన్ కాలనీలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని పగలగొట్టిన సంఘటనపై విశ్వబ్రాహ్మణ సిద్దిపేట జిల్లా యూత్ అధ్యక్షుడు తాటికొండ సదానందం ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసుల ముందే జయశంకర్ సార్ విగ్రహాన్ని దుండగుడు ద్వంసం చేసిన తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్రం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. జయశంకర్ సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా విశ్వబ్రాహ్మణుల ఐక్యతతో రాస్తారోకోలు చేస్తామని డిమాండ్ చేశారు.



# ప్రిన్సిపాల్‌నూ సస్పెండ్ చేయాలి

## ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి శంకర్

**మిర్యాలగూడ, జనవరి 17:-**




అక్షిత ప్రతినిధి : విద్యాబుద్ధులు చెప్పాల్సిన హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అదే కళాశాలలో పనిచేస్తున్న ఒక మహిళ లెక్చరర్ ను లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టిన ఇంటర్ బోర్డు కార్యదర్శి కంప్లైట్ చేసింది. విచారణ కోసం ఆదేశిస్తే విచారణ జరిపి సుమారు రెండు నెలలు గడుస్తున్నా ఇంటర్ బోర్డు అధికారులు గాని పోలీస్ అధికారులు గాని ఏ మాత్రం పట్టించుకోక పోవడం దేనికి నిదర్శనమని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ ఆరోపించారు. బుధవారం స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జరిగిన ఎస్ఎఫ్ఐ డివిజన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆడవారికి ఎలాంటి ఇబ్బందులూ కలిగిన వేంటనే 100కి డయల్ చేయమని చెప్పే షీ టీమ్లు సైతం షో టీంలుగా మారాయి తప్ప ఒక మహిళ లెక్చరర్ ఇంత ఆవేదన చెందుతుంటే ఏ మాత్రం పట్టించుకోకుండా దుర్మార్గ ఆలోచనతో వున్నా పై అధికారులు ఇంటర్ బోర్డు కార్యదర్శి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అతను కులం అహంభావంతో పై అధికారులను అందరిని డబ్బులతో మ్యానేజ్ చేస్తూ వస్తున్నారు. ఇప్పుడు పరీక్షల సమయం కావడంతో మేడమ్ కి సపోర్ట్ చేసిన విద్యార్థుల పోటోలు అన్ని నా దగ్గర వున్నాయి, ఒక్కోక్క విద్యార్థిని విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో ఏవిధంగా పాసవుతారో చూస్తానంటు విద్యార్థులను బెదిరింపులకు దిగిన ప్రిన్సిపాల్ ను తక్షణమే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి (డీఐఈఓ) ఇంటర్ బోర్డులో నా కులస్తులు వున్నారు. అందరిని మ్యానేజ్ చేశానని మీరందరు నా పరిధిలో పరీక్షలు రాస్తారు, ఏవిధంగా రాస్తారో చూస్తానని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని, లైంగిక వేధింపు ప్రిన్సిపాల్ ను కొత్తగా వచ్చిన ఇంటర్ బోర్డు కార్యదర్శి స్పందించి ఆ మహిళ లెక్చరర్ కు న్యాయం చేసి విద్యార్థులకు పరీక్షలు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదానాయక్ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్, రవి, తరుణ్, కృష్ణ, చందు, ప్రవీణ్ , అశోక్ పాల్గొన్నారు.

# వేచరేణి వాగులో బ్రిడ్జి నిర్మాణం అయేంతవరకు పోరాటం ఆగదు

**-హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు మాదాసు బాలకృష్ణ**

**-బ్రిడ్జి నిర్మాణం సాధనకై గ్రామస్తులతో బాలకృష్ణ దీక్ష**

**-దీక్ష కు సంఘీభావం తెలిపిన కాంగ్రెస్,ఎమ్మార్పీఎస్ నాయకులు**

**చేర్యాల,జనవరి 17 అక్షిత ప్రతినిధి:**



వేచరేణి వాగులో బ్రిడ్జి నిర్మాణం అయంత వరకు పోరాటం ఆగదని యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షుడు మాదాసు బాలకృష్ణ అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామానికి చెందిన వాగులో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు మాదాసు బాలకృష్ణ ఆధ్వర్యంలో వాగు వద్ద గ్రామస్తులతో కలిసి ఒకరోజు దీక్ష చేపట్టినారు. బ్రిడ్జి నిర్మాణానికి దీక్ష చేపట్టిన బాలకృష్ణకు సంఘీభావం తెలుపుతూ కాంగ్రెస్ నాయకులు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గతంలో మాదాస్ బాలకృష్ణ ఆధ్వర్యంలో బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ పలుమార్లు ధర్నాలు చేపట్టి పత్రికల ద్వారా ప్రభుత్వానికి తెలిపినారని, అయినా తొమ్మిదేళ్లు పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని సూచించారు. ఈ వాగులో బ్రిడ్జి నిర్మాణం తప్పనిసరిగా కావాలని, వర్షాకాలంలో గ్రామానికి చెందిన విద్యార్థులు చేర్యాలకు వెళ్లాలన్నా,వాగు దాటి వ్యవసాయదారులు పొలం పనులపై వెళ్లాలన్న, గ్రామంలో ఎవరైనా మరణిస్తే శవాన్ని పూడ్చాలన్న వాగు దాటి రావాల్సి వస్తుందని ఇలా ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తు చేశారు. ఈ విషయాన్ని మా కాంగ్రెస్ పార్టీ పక్షాన జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి తో కలిసి జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కు తెలియజేస్తామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు మాదాసు యాదగిరి మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం అయేంతవరకు ఎమ్మార్పీఎస్ తరపున పూర్తి మద్దతు తెలుపుతూ బాలకృష్ణతో కలిసి పోరాటం చేస్తామని తెలిపారు. అనంతరం మాదాసు బాలకృష్ణ మాట్లాడుతూ వాగులో బ్రిడ్జి లేనందున వర్షాకాలంలో వాగు పోతున్న సమయంలో గ్రామంలో చనిపోతే శవాలను పూడ్చాలన్న, విద్యార్థులు చేర్యాలకు వెళ్లాలన్న, వ్యవసాయదారులు పనులపై వాగు దాటి వెళ్లాలన్నా, గ్రామ ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని గతంలో ఈ విషయాలు పలుమార్లు ప్రజాప్రతినిధులకు, ధర్నాలను చేపట్టి, నిరసనలతో పత్రికా ద్వారా ప్రభుత్వాలకు తెలిపినామని, అయినా కూడా అధికారంలో ఉన్న గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల సమయంలో వేచరేణి గ్రామ ఓట్లు అవసరం ఉన్నందున వాగు పై బ్రిడ్జి కట్టిస్తానని హామీ ఇచ్చి కాంక్రీట్ ఒకటి పోయించిన పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ఇప్పటివరకు మా గ్రామానికి వచ్చింది లేదు వాగులో కొబ్బరికాయ కొట్టింది లేదు అని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున,జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి మా గ్రామ ప్రజల ఇబ్బందులను చూసి వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టే విధంగా చూడాలని మాదాసు బాలకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పిఏసిఎస్ డైరెక్టర్ మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి జ్యోతి వెంకటేష్, మాజీ ఎంపీటీసీ బూరుగు పద్మ వెంకటేష్ గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు, మరియు ఎండి హాజర్, కనకయ్య, సత్యనారాయణ, గడ్డం స్వామి, ఈదుర్ల కనకయ్య,,చంద్రమౌళి, బండారి కనకయ్య, డోలు దెబ్బ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రొ.జయశంకర్ విగ్రహాన్ని కూల్చిన దుండగులను కఠినంగా శిక్షించాలి...బీసీ జేఏసి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

హైద్రాబాద్ శేరిలింగంపల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని కూల్చిన దుండగులను కఠినంగాశిక్షించాలని బీసీ జేఏసి అధ్వర్యంలో బుదవారం మిర్యాలగూడ ఎన్ఎస్పి క్యాంపు తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద జయశంకర్ చిత్రపటానికి పాలాభీషేకం నిర్వహించి దుండగులను కఠీనంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసి నాయకులు కోల సైదులు, మహేష్ గౌడ్, దాసరాజు జయరాజు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుకు దశ దిశ చూపిన మేధావి జయశంకర్ విగ్రహం కూల్చడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ ఏర్పాటులో జయశంకర్ సార్ పాత్ర ఎనలేనిదన్నారు. ఆయన సూచించిన విధంగా తెలంగాణ ఏర్పాటయిందని చెప్పారు. దుండగులను నాన్ బెయిలబుల్ సెక్షన్ కింద కేసులు నమోదు చేసి కఠిన శిక్ష పడేలా చేయాలని, భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠీనచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు సుధాకర్, సిహెచ్.వేంకటేశ్వర్లు, ఈశ్వరాచారి, ఏడుకొండల్, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మా లోత్ దశరథనాయక్,మోహ్సిన్ ఆలీ,మురళి, బంటు కవిత పాల్గొన్నారు.

# యన్స్ ఆధ్వర్యంలో 19న ఉచిత మెగా వైద్య శిబిరం

## క్యాన్సర్, కిడ్నీ, గుండె పరీక్షలు

## క్లబ్ అధ్యక్షులు రమేష్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణం వాసవీనగర్ లోని వర్షిత హాస్పిటల్ లో లయన్స్ క్లబ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో ఈనెల 19న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మిర్యాలగూడ లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కర్నాటి రమేష్, లింగయ్య, వర్షిత హాస్పిటల్ చైర్మన్ కె.రాంబాబులు తెలిపారు. బుధవారం స్థానికంగా మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అత్యంత ఖర్చుతో కూడిన క్యాన్సర్, కిడ్నీ, గుండె, సంబంధిత రోగనిర్ధారణ, పరీక్షలను పేదవారికి ఉచితంగా అందజేసే ఉద్దేశంతో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. 40 సంవత్సరాలు పైబడిన మహిళ పాప్ స్మియర్ పరీక్ష చేయించుకోవడం వలన క్యాన్సర్ లక్షణాలను తొలి దశలోనే నిర్ధారణ చేసుకుని, చికిత్స పొందటానికి అవకాశం ఉందన్నారు. గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ కోసం జరిపే ఇసిజి,టుడి ఈకో పరీక్షలు, కిడ్నీ సంబంధిత వ్యాధుల నిర్ధారణ కోసం జరిపే పరీక్షలు సుమారు 3వేల నుండి 5వేల వరకు ఉంటాయని, సామాన్యులకు అవి భారం కాకూడదన్న మానవతా దృక్పథంతో హైదరాబాద్ కార్పొరేట్ ఆసుపత్రిలో పనిచేసే వైద్యుల చేత ఉచితంగా అందజేసేందుకు మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ కు చెందిన ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ రమాకాంత్రెడ్డి, మూత్రపిండాల వైద్య నిపుణుడు డాక్టర్ అమన్ చంద్రపాండే, క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ ఎల్.రోహిత్ రెడ్డి, డాక్టర్ నివాళికలు వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అవకాశాన్ని మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి బాబురావు, కెఎన్. ప్రసాద్, ముక్కపాటి వెంకటేశ్వరరావు, పి.రవీందర్రెడ్డి, డైమండ్ మాశెట్టి శ్రీనివాస్, బి.ఎం. నాయుడు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం










(మొదటి పేజీ తరువాయి)

40 కంప్యూటర్లు తన సొంత నిధులతో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. డెల్ కంప్యూటర్స్ ఏర్పాటుకు నిధులు చెల్లించి వారంరోజుల్లో కంప్యూటర్లు ఏర్పాటు చేయనున్నట్టు, అదే విధంగా సర్జరీ చేసిన తర్వాత స్టెర్లిలైజ్ చేసేఆటో క్లేవ్,బ్లడ్ బ్యాంక్ అభివృద్ధి కి తన స్వంత నిధులు మంజూరు చేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.మెడికల్ కళాశాల కు ల్యాప్రో స్కోపిక్ మెషిన్,ఇతరసంబంధించిన సమస్యలపై వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్,టి.ఎస్. ఐ డి.సి.,ఎండి అర్.వి.కర్ణన్ తో ఫోన్ లో మాట్లాడి అప్పటికప్పుడే సమస్యలు పరిష్కారంకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రిలో వైద్య కళాశాలలో కరెంటు కోతలు లేకుండా నిరంతరాయ విద్యుత్ సరఫరాకు అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ఇందుకు అవసరమైన నిధులను మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. నల్గొండ నియోజక వర్గంలో కూడా కరెంటు సమస్య లేకుండా నిధులు మంజూరు చేయనట్టు అందుకే కావాల్సిన పనులు ప్రారంభించాలని ఆదేశించారు.మెడికల్ కళాశాల లోతల్లిదండ్రులు లేని పేద విద్యార్థులను గుర్తించి తనకు వారి వివరాలు అందించాలని, అటువంటి వారికి తాను ఆర్థిక సాయం అందిస్తానని మంత్రి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కు సూచించారు. ఈ సమావేశంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజకుమా,రి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండల్ రావు, ఆసుపత్రి సూపరి%శీ%టెండెంట్ డా. లచ్చు, ఎస్పీడీసీఎల్ ఎస్ .ఈ.చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.ఇదిలా ఉంటే...జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి లో 23కోట్ల 75 లక్షల రూ.ల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ భవనంకు భూమి పూజ చేసిన రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి,ఎస్.పి.చందన దీప్తి,రాష్ట్ర వైద్య ఆరోగ్య మౌలిక సదుపాయాల సంస్థ డిఈ.అజీజ్,మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా రాజ కుమారి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కొండల్ రావు,ఇంఛార్జి మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఈ నెలాఖరులోగా అర్హులందరికీ గృహలక్ష్మి

### పొనుగోడు కాంగ్రెస్ పార్టీ 265 బూత్ ఎనోల్లార్ చిలక మనోజ్



గరిడేపల్లి అక్షిత న్యూస్.

తెలంగాణాలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెలాఖరులోగా ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న ఇండ్ల కోసం ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇచ్చే పథకం మార్గదర్శ కాలు ఇచ్చేలా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది అని పొనుగోడు కాంగ్రెస్ పార్టీ 265 బూత్ ఎనోల్లార్ చిలక మనోజ్ అన్నారు. ఈ రోజు ఆయన విలేకరుల సమావేశం లో తెలిపారు. అంతే కాకుండా డబుల్ బెడ్ రూం ఇళ్లపై విమర్శలు, గతంలో ఎదురైనా విమర్శల దృష్ట్యా క్షేత్ర స్థాయిలో గృహలక్ష్మి పథకం అమలు చేయాలని భావిస్తోంది అని ఇళ్ల స్కీం కోసం 25 లక్షల దరఖాస్తులు రాగా.. ఇళ్లు లేని వారు, జాగా ఉండి ఇళ్లు లేని వారు ఇలా అర్హులను ఎంపిక చేసే అవకాశం ఉంది అని అలాగే గృహ లక్ష్మికి గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి కూడా ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉంది అని పొనుగోడు కాంగ్రెస్ పార్టీ 265 బూత్ ఎనోల్లార్ చిలక మనోజ్ అన్నారు.

# ఆసుపత్రికి వచ్చే ప్రతీ ఒక్కరికీ మెరుగైన సేవలు అందాలి

- నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- తిరుమలాయపాలెం ప్రభుత్వాసుపత్రి ఆకస్మిక తనిఖీ
- సిబ్బంది అందుబాటులో లేకపోవడం పై ఆగ్రహం

ఖమ్మం/అక్షిత బ్యూరో :



ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆసుపత్రి ద్వారా అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషంట్ అవుట్ పేషంట్ రికార్డులు పరిశీలించారు. ఆసుపత్రి వైద్యులు సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో తనిఖీ సమయంలో విధుల్లో లేని వైద్యులు, సిబ్బందిపై ఆగ్రహం వెలిబుచ్చారు. అనుమతి లేని గైర్హాజరు పై సంజాయిషీకి ఆదేశించాలన్నారు. ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని, ఆరు హామీల్లో వైద్యానికి సంబంధించిన ఆరోగ్యశ్రీ పరిమితి పెంపును అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలులోకి తెచ్చిందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారిలో పేదలు ఎక్కువగా ఉంటారని, పేదలకు అందుబాటులో ఉండి, మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యాధికారులను మంత్రి ఆదేశించారు.మంత్రి తనిఖీ సందర్భంగా జిల్లా ఉపాధికల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ తిరుమలాయపాలెం ఎంపిడివో సిహెచ్ శ్రీనివాస్ ప్రజాప్రతినిధులు వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఈశాన్య రాష్ట్రాలపై గొప్పలు

## అభివృద్ధిని పూర్తిగా విస్మరించారు నాగాలాండ్ యాత్రలో రాహుల్ విమర్శలు

ఇంఫాల్, అక్షిత బ్యూరో :

ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిపై గొప్పలు చెప్పే ప్రధాని నరేంద్ర మోదీ ఈ ప్రాంతాన్ని పూర్తిగా అలక్ష్యం చేశారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. నాగాలాండ్ లో మౌలిక వసతుల లేమితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా రాహుల్ నాగాలాండ్‌లో బుధవారం జరిగిన బహిరంగ సభను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధాని మోదీపై విరుచుకుపడ్డారు. నాగాలాండ్ ప్రజలు రోజూ తిరిగే ఈ గతుకుల రోడ్లపై మీరు నడిచే సాహసం చేస్తారా అని మోదీని ఆయన నిలదీశారు. ఇది నాగాలాండ్ ప్రజలను మోసం చేయడమేనని, ఈ గుంతల రోడ్లతో నాగాలాండ్ యువతకు మీరు మెరుగైన భవిష్యత్‌ను ఎలా తీసుకురాగలరని ప్రశ్నించారు.

నాగా ప్రజలు రహదారులు సవ్యంగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యుత్ సమస్యలు, మౌలిక వసతుల లేమి ఈ ప్రాంతాన్ని వెంటాడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నాగా ప్రజలకు సరైన వైద్య సదుపాయాలు లభించడం లేదని అన్నారు. అభివృద్ధిలో నాగాలాండ్, మణిపూర్, అసోం సహా ఈశాన్య ప్రాంత ప్రజలు భాగస్వామ్యం కాలేకపోతున్నారని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు.

# అంబేడ్కర్ పేరుతో దోపిడీ

## విగ్రహం ఏర్పాటులో అవినీతి టిడిపి నేతల ఆరోపణలు

అమరావతి, అక్షిత బ్యూరో :

అంబేడ్కర్ పేరుని అడ్డంపెట్టుకుని వందల కోట్ల రూపాయల దోపిడీకి వైసీపీ ప్రభుత్వం తెరలేపిందని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు ఆరోపించారు. మహాత్ముడి పేరుతో దోపిడీకి పాల్పడడం దారుణమన్నారు. బుధవారం నాడు శాఖమూరులో అంబేద్కర్ స్మృతి వనం ప్రాజెక్టును టీడీపీ దళిత నేతలు పరిశీలించారు. దొంగిలించిన విగ్రహాలు, స్మృతి వనం ప్రాజెక్టు నిర్వీర్య ప్రాంతాలను నేతలు పరిశీలించారు. హైదరాబాద్‌లో రూ.150 కోట్లతో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటయితే.. ఏపీలో కూడా అలాంటి విగ్రహానికే రూ.400కోట్లు ఎలా అయ్యాయని ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వం రూ.137కోట్లతో 125అడుగుల అంబేద్కర్ విగ్రహన్ని నిర్మించ తలపెట్టిన స్మృతి వనాన్ని జగన్ ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు. రూ.36కోట్లతో 26శాతం పనులు కూడా చంద్రబాబు ప్రభుత్వ హయాంలోనే పూర్తి అయిందని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన అంబేద్కర్ ప్రాజెక్టు కంటే.. వైసీపీ ప్రభుత్వం అంబేద్కర్ చిన్న విగ్రహం పేరుతో రూ.400కోట్ల దోపిడీకి పాల్పడుతోందన్నారు. వైసీపీ ప్రభుత్వ కనుసన్నుల్లోనే అంబేద్కర్ విగ్రహాలు దోపిడీకి గురయ్యాయని నక్కా ఆనంద్ బాబు అన్నారు. రాజధాని అమరావతి లాగానే అంబేద్కర్ స్మృతి వనాన్ని కూడా జగన్మోహన్‌రెడ్డి ఏర్పాటుకు అడ్డంకులు సృష్టిస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. గత ఐదేళ్లలో దళితుల పట్ల జగన్మోహన్‌రెడ్డి చేసిన పాపాలు ఎప్పటికీ పోవని చెప్పారు. అంబేద్కర్, ఆయన రాసిన రాజ్యాంగం పైనా సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి, గౌరవం లేదని మండిపడ్డారు. ఒక వర్గం వారిని అణిచివేయడానికే అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలో పెట్టారన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ భారీ విగ్రహాన్ని ఏపీలో ఎందుకు ఏర్పాటు చేయలేదని వర్ల రామయ్య ప్రశ్నించారు.

# రూ.12,400 కోట్ల పెట్టుబడిని ప్రకటించిన సంస్థ

## దావోస్ వేదికగా సిఎం సమక్షంలో ఎంవోయూలు

హైదరాబాద్,

అదానీ గ్రూప్ తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో పలు వ్యాపారాల ద్వారా రూ.12,400 కోట్ల పెట్టుబడిని ప్రకటించినట్లు తెలంగాణ ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. ఈ మేరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులపై ఇరువురూ చర్చించి నాలుగు ఎంవోయూలు కుదుర్చుకున్నారు. అధికారిక ప్రకటన ప్రకారం, హైదరాబాద్‌లో అదానీ గ్రీన్ ఎనర్జీ 1350 మెగావాట్ల రెండు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్‌లను ఏర్పాటు చేయడానికి రూ. 5వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. చందనవెల్లిలో డేటా సెంటర్ క్యాంపస్‌ను ఏర్పాటు చేసేందుకు అదానీకాన్‌ఎక్స్ డేటా సెంటర్ రూ. 5వేలకోట్లు పెట్టుబడి పెట్టనుంది. అంబుజా సిమెంట్స్ లిమిటెడ్ తెలంగాణలో ఏడాదికి 6 మిలియన్ టన్నుల సామర్థ్యంతో సిమెంట్ గ్రైండింగ్ యూనిట్‌లో రూ.14వందల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తెలంగాణలోని హైదరాబాద్‌లోని అదానీ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పార్క్‌లోని కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, క్షిపణి అభివృద్ధి, తయారీ కేంద్రాలలో అదానీ గ్రూప్ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులకు అవసరమైన సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు, సహాయాన్ని అందజేస్తుందని గౌతమ్ అదానీకి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఏరో స్పేస్ పార్కుతో పాటు డేటా సెంటర్ ప్రాజెక్టు నెలకొల్పేందుకు అదానీ గ్రూప్ సీఎం రేవంత్‌తో చర్చలు జరిపింది. వీటికి సంబంధించిన పురోగతితో పాటు కొత్త ప్రాజెక్టుల స్థాపనపై సమావేశంలో చర్చించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో సీఎం రేవంత్‌తో అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ సమావేశమయ్యారు. తెలంగాణలో పెట్టుబడులపై చర్చించారు. రాష్ట్రంలో 12వేల 400 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించినట్లు సమాచారం. సిఎం వెంట మంత్రి శ్రీధర్ బాబుతో పాటు, ఉన్నతస్థాయి అధికారుల బృందం కూడా ఉంది.

# దాతలు ఆదుకోండి.. మానవత్వాన్ని చాటండి

– దొడ్డి సమ్మయ్యకు నివాళులు అర్పించిన సామజిక కార్యకర్త కర్నె రవి







అక్షిత ప్రతినిధి, మణుగూరు

డిసెంబర్ 30 తారీకున విద్యుత్ షాట్ తో ఇల్లు కాలిపోయి, ఈరోజు గుండెపోటుతో మరణించిన దొడ్డి సమ్మయ్య కుటుంబాన్ని దాతలు ఆదుకోవాలని సామాజిక కార్యకర్త కర్నె రవి కోరారు. కరకగూడెం మండలం రఘునాథపాలెం గ్రామంలో దొడ్డి సమ్మయ్య భౌతిక కాయానికి కర్నె రవి నివాళులు అర్పించారు. రవి మాట్లాడుతూ... ఇళ్ళు పూర్తిగా కాలి బూడిద అయ్యిందని, కట్టుబట్టలతో సమ్మయ్య కుటుంబం రోడ్డున పడిందన్నారు. అధికారులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు, దాతలు ఆ కుటుంబానికి తోచినమేర సాయం అందించి, మానవత్వం చూపాలని కోరారు..

# సైబర్ నేరగాళ్ల వరుస షాక్

## కవిత సోషల్ మీడియా అకౌంట్ల హ్యాక్

హైదరాబాద్, అక్షిత బ్యూరో :

సైబర్ నేరగాళ్లు తెలంగాణలో ప్రముఖులు ఒక్కొక్కరికి షాకిస్తున్నారు. వారి సోషల్ మీడియా ఖాతాలు హ్యాక్ చేస్తున్నారు. మొన్న మంత్రి దామోదర రాజనర్సింహ ఫేస్ బుక్ హ్యాక్ కాగా, గవర్నర్ తమిళిసై ట్విట్టర్ అకౌంట్ ను హ్యాక్ చేశారు సైబర్ నేరగాళ్లు. తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ట్విట్టర్ అకౌంట్ హ్యాకింగ్ కు గురైంది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ విషయంపై తాను సైబర్ క్రైమ్ పోలీసులకు, డీజీపీ, ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని కవిత తెలిపారు. సోషల్ మీడియా ఖాతాలను పూర్తి స్థాయిలో తిరిగి పునరుద్ధరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ట్విట్టర్ తో పాటు ఇన్‌స్టాగ్రామ్ ఖతాలు కూడా హ్యాక్ కు గురయ్యాయి. సైబర్ నేరగాళ్లు మంగళవారం నాడు రాత్రి 10 గంటల నుంచి బుధవారం ఉదయం 11 గంటల వరకు వరుసగా పలు సార్లు హ్యాకింగ్ కు యత్నించారనని ఆమె తెలిపారు. అనుమానాస్పదంగా లాగిన్ అయ్యి సైబర్ నేరగాళ్లు ఆమె ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లో సంబంధం లేని ఒక వీడియోను పోస్టు చేశారు.

# తెలంగాణలో గ్రీన్ ఫీల్డ్ డేటా సెంటర్

## వెబ్ వెర్క్స్ రూ. 5,200 కోట్ల పెట్టుబడులు
## సిఎం రేవంత్ సమక్షంలో ఎంవోయూ ఖరారు

**హైదరాబాద్,**

తెలంగాణలో డేటా సెంటర్లను నెలకొల్పేందుకు వెబ్ వెర్క్స్ రూ.5200 కోట్ల పెట్టుబడులకు సిద్ధపడింది. డేటా సెంటర్ల నిర్వహణలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన ఐరన్ మౌంటెన్ అనుబంధ సంస్థ వెబ్ వెర్క్స్. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఐరన్ మౌంటేన్ సీఈవో విలియం మినీ, వెబ్ వెర్క్స్ సీఈవో నిఖిల్ రాఠీతో సమావేశమయ్యారు.

తెలంగాణలో డేటా సెంటర్ల ఏర్పాటు, నిర్వహణపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రూ.5200 పెట్టుబడులకు వెబ్ వెర్క్స్ కంపెనీ తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.

హైదరాబాద్‌లో 10 మెగావాట్ల నెట్ వర్కింగ్-హెవీ డేటా సెంటర్‌లో ఇప్పటికే ఈ కంపెనీ రూ.1,200 కోట్లు పెట్టుబడి పెడుతోంది. దీనికి అదనంగా 4,000 కోట్లకు పైగా పెట్టుబడులతో రాబోయే కొన్ని సంవత్సరాలలో గ్రీన్ ఫీల్డ్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ విస్తరించేందుకు ఈ ఒప్పందం చేసుకుంది. తెలంగాణలో డేటా సెంటర్ల ఏర్పాటును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. డేటా సెంటర్ల ద్వారా ఐటీ రంగం అత్యున్నతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. దేశంలోనే డేటా సెంటర్ల ఏర్పాటుకు తెలంగాణ అసలైన గమ్యస్థానంగా నిలుస్తుందని అన్నారు. పెట్టుబడిదారులు అందుకు అవసరమైన విద్యుత్తును కూడా పునరుత్పాదక వనరుల ద్వారా సమకూర్చుకుంటున్నారని అన్నారు. ఇదంతా తమ కొత్త ప్రభుత్వం అనుసరించే వ్యాపార అనుకూల విధానాలు, తాము ఎంచుకున్న ఫ్రెండ్లీ పాలసీపై వాళ్లకున్న నమ్మకాన్ని చాటి చెపుతోందన్నారు. ÷లంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయటం, దేశంలో తమ డేటా సెంటర్ కార్యకలాపాలను విస్తరించడంపై ఐరన్ మౌంటైన్ ఆనందం వ్యక్తం చేసింది. 'తెలంగాణ రాష్ట్రాని స్పష్టమైన ప్రాధాన్యతలున్నాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మా డేటా సెంటర్‌లలో 100? పునరుత్పాదక శక్తిని ఉపయోగిస్తున్నాము. దీనిని భారతదేశంలో విస్తరించాలని చూస్తున్నాం. కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం డేటా సెంటర్లు మరియు పునరుత్పాదక ఇంధనం రెండింటికి మద్దతు అందించటం ద్వారా పెట్టుబడులను ఆకర్షణీయంగా మార్చిందని విలియం మినీ అన్నారు.






# గవర్నర్ కోటా స్థానాలపై పీటముడి

## ఇప్పుడప్పుడే ప్రతిపాదనలు పంపొద్దు

## హైకోర్టులో కేసు తేలాకనే నిర్ణయం

## రాజ్‌భవన్ ప్రకటనతో గవర్నర్ కోటాకు బ్రేక్

**హైదరాబాద్,**

తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. నామినేటెడ్ కోటా ఎమ్మెల్సీల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు తీసుకోరాదని నిర్ణయించారు. హైకోర్టులో కేసు నడుస్తున్న నేపథ్యంలో ఆమె ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. పిటిషన్లపై తీర్పు వరకు వేచి ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గతంలో తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా దాసోజు శ్రవణ్‌కుమార్, సత్యనారాయణ పేర్లను కేబినెట్ నామినేట్ చేస్తూ ఆమోదం కోసం గవర్నర్‌కు పంపింది. అయితే, ఇద్దరి పేర్లను గవర్నర్ ఆమోదం తెలుపలేదు. ఆ తర్వాత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు రాగా..

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అయితే, తమ పేర్లను ఆమోదించకపోవడంతో దాసోజు శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. ఆర్టికల్ 171 ప్రకారం.. తమను ఎమ్మెల్సీలుగా ప్రభుత్వం నామినేట్ చేసిందని.. గవర్నర్‌కు తిరస్కరించే హక్కు లేదని వాదించారు. ఆయా పిటిషన్లపై ఇటీవల హైకోర్టు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా కేబినెట్ నిర్ణయాన్ని గవర్నర్ అడ్డుకోలేంటూ శ్రవణ్, సత్యనారాయణ తరుపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఆర్టికల్ 361 ప్రకారం ఈ పిటిషన్‌కు అర్హత లేదని గవర్నర్ తరఫు కౌన్సిల్ కోర్టుకు తెలిపింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు పిటిషన్ మెంటేనబిలిటీపై విచారణ జరుపుతామని పేర్కొంటూ విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది. మొత్తంగా గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేయాలనుకుంటున్న కాంగ్రెస్ పార్టీకి గవర్నర్ ఇలా షాకిచ్చారు. ఆ ఎమ్మెల్సీల భర్తీపై ప్రభుత్వం ఎలాంటి సిఫారసులు చేసినా అంగీకరించేది లేదని తెలిపింది. వాటిపై ఇప్పటికే కోర్టులో కేసు ఉందని ఆ కేసు పరిష్కారం అయిన తర్వాతనే నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. రాజ్ భవన్ ప్రకటనతో రెండు ఎమ్మెల్సీ స్థానాల భర్తీ చేయాలని అనుకుంటున్న కాంగ్రెస్‌కు గట్టి షాక్ తగిలినట్లయింది. గతంలోనే గవర్నర్ కోటా ఎమ్మెల్సీలను సామాజిక కార్యక్రమాలలో పాల్గొన్నవారిని సిఫార్సు చేయాలని సూచించారు. అటువంటివారి పేర్లను పంపితే ఆమోదిస్తానని తమిళి సై తెలిపారు. అయితే ఆ తర్వాత మరో ఇద్దరి పేర్లను కేసీఆర్ రాజ్ భవన్‌కు పంపలేదు. ఈ లోపు ఎన్నికలు వచ్చాయి. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవడంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు రెండు గవర్నర్ స్థానాలు ఖాళీగా ఉన్నందున కోదండరాం, అమిర్ అలీ ఖాన్ పేర్లను సిఫారసు చేయాలని అనుకున్నారు. కానీ కోర్టులో కేసు తేలే వరకూ ఏ సిఫార్సులు అంగీకరించేది లేదని గవర్నర్ ముందుగానే చెప్పడంతో … ఆ రెండు స్థానాల భర్తీ ఇప్పుడప్పుడే ఉండదని తేలిపోయింది.

# కోలుకుంటున్న మాజీ సిఎం కెసిఆర్

## ఫామ్‌హౌజ్‌లో ఊతకర్ర సాయంతో అడుగులు వీఇయోను పోస్ట్ చేసిన ఎంపి సంతోష్

గజ్వేల్, అక్షిత బ్యూరో :

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. గాయం నుంచి మెల్ల మెల్లగా కోలుకుంటున్నారు. తాజాగా కేసీఆర్ ఆరోగ్యానికి సంబంధించి వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. మొన్నటి వరకు బెడ్‌కే పరిమితం అయిన కేసీఆర్.. ఇప్పుడు నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ నడుస్తున్నారు. వైద్య సిబ్బంది సహాయంతో ఆయన నిదానంగా నడుస్తున్నారు. పక్కనే వైద్య సహాయకుడు ఉండగా.. ఊతకర్ర సాయంతో కేసీఆర్ మెల్లగా అడుగులు వేస్తూ నడుస్తున్నారు. ఇంటి హాల్ మొత్తం నడిచారు. ఊతకర్ర పట్టుకుని కేసీఆర్ నడుస్తుండగా.. తీసిన వీడియోను ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ షేర్ చేశారు. దీంతో వీడియో కాస్తా వైరల్ అయ్యింది. కేసీఆర్ త్వరగా కోలుకుంటున్నారని బీఆర్ఎస్ శ్రేణులు సంబరపడిపోతున్నారు. కేసీఆర్ త్వరగా కోలుకుని, ప్రజల్లోకి రావాలని కోరుకుంటూ కామెంట్స్ పెడుతున్నారు. డిసెంబర్ 8న కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌లో కాలు జారి కింద పడగా.. తుంటి ఎముక విరిగిపోయింది. దాంతో వైద్యులు ఆయనకు శస్త్ర చికిత్స చేసి తుంటి ఎముక రీప్లేస్ చేశారు. ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తరువాత 8 వారాల పాటు రెస్ట్ అవసరం అని వైద్యులు చెప్పగా.. హైదరాబాద్ నందినగర్‌లోని తన ఇంట్లో ఉంటూ రెస్ట్ తీసుకుంటున్నారు. వైద్యుల పర్యవేక్షణలో అవసరమైన చికిత్స తీసుకుంటూ, వ్యాయామం చేస్తూ త్వరగా కోలుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే.. తాజాగా ఆయన నడుస్తున్న వీడియోను సంతోష్ కుమార్ షేర్ చేశారు. జూబ్లీహిల్స్ నందినగర్ లో విశ్రాంతి తీసుకున్న కేసీఆర్.. ఆరోగ్యం కుదటపడడంతో మళ్లీ ఫామ్ హౌస్ షిఫ్ట్ అయ్యారు. అక్కడే వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటున్నారు. ఎప్పటికప్పుడు కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులు, సహాయకులు పర్యవేక్షిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఊత కర్ర సాయంతో నడక ప్రాక్టీస్ చేస్తున్నారు. గత ఆదివారం ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో ఎవుసం చేసుకుంటానని, అవసరమైన ఎరువులు పంపాలని ములుగు మండలం వంటిమామిడిలోని ఎరువుల వ్యాపారి ఏనుగు బాపురెడ్డికి కేసీఆర్ ఫోన్ చేసిన సంగతి తెలిసిందే. ఆరోగ్యం బాగుందని, గజ్వేల్ వస్తానని... అందరిని కలుస్తానని చెప్పారు.

# శ్రీశైలంలో ఘనంగా శ్రీచండీశ్వర హోమం

శ్రీశైలం, అక్షిత బ్యూరో :

: మకర సంక్రమణ సందర్భంగా శ్రీశైల ఆలయంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆరోరోజు బుధవారం ఆలయంలో శ్రీ స్వామిఅమ్మవార్లకు విశేష పూజాకార్యక్రమాలను నిర్వహించారు. యాగశాలలో శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, పూర్ణాహుతి, కలశోద్వాసన, త్రిశూలస్నానం, మహదాశీర్వచనాన్ని భక్తిశ్రద్ధలతో జరిపారు. పూర్ణాహుతిలో నారికేళాలు, సుగంధద్రవ్యాలు, నూతన వస్త్రాలు హోమగుండంలో వేశారు. అనంతరం వసంతోత్సవాన్ని , చండీశ్వరస్వామికి పుష్కరిణిలో అవభృథస్నానాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, కార్యనిర్వహణాధికారి డి.పెద్దిరాజు, సభ్యులు మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా వేదశ్రవణాన్ని నిర్వహించారు. దేవస్థానం వేదపండితులతో పాటు కాణిపాకం, శ్రీకాళహస్తి, అన్నవరం, ద్వారక తిరుమల, ఇంద్రకీలాద్రి, హైదరాబాద్ నుంచి వచ్చిన 32 మంది వేదపండితులు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ వేదపారాయణం గావించారు.

# వనదేవతలను దర్శించుకున్న మంత్రులు

ప్రత్యేక అతిథి గృహసముదాయం పనులకు శ్రీకారం

ములుగు,

మేడారం జాతరలో పూజారులు పాత్ర కీలకంగా ఉంటుందని, పూజారుల కోసం నూతనంగా ప్రత్యేక అతిథి గృహాన్ని నిర్మిస్తున్నామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారంలో పూజారులు అతిథి గృహం సముదాయ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. దేవాదాయ శాఖ మంత్రి హోదాలో మొదటి సారిగా ఆమె మేడారంలోని వన దేవతలను సందర్శించుకున్నారు. 1.5 కోట్లు రూపాయలతో మేడారం పూజారుల కోసం నూతనంగా నిర్మించే ప్రత్యేక అతిథి గృహ సముదాయ పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. మేడారం గిరిజన జాతరలో పూజారులు పాత్ర కీలకంగా ఉంటుం దన్నారు. వారి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా అతిథి గృహ నిర్మాణం చేపడుతుందన్నారు. వచ్చే జాతర సమయానికి ఈ అతిథి గృహం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో రాజీపడొద్దని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు.

# అయోధ్యలో రామ్ లల్లా ఆలయ నిర్మాణం పూర్తి

రామమందిరం నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా

న్యూఢిల్లీ, అక్షిత బ్యూరో :

అయోధ్యలో రామ్ లల్లా ఆలయ నిర్మాణం పూర్తయిందని రామమందిరం నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా బుధవారంనాడు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న రామాలయంలో ప్రాణప్రతిష్ఠ జరుగుతోందంటూ ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో మిశ్రా తాజా ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. రామలల్లా ఆలయంలో గర్భగుడి ఉందని, అది పూర్తయిందని వెల్లడించారు. మందిరం పూర్తయింది. గర్భగుడి, ఐదు మండపాలతో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆలయం ఉంది. ఆ ఆలయం పూర్తయింది. మొదటి అంతస్తు నిర్మాణంలో ఉంది. అందులో రామ్ దర్బార్ ఉంది. రెండో అంతస్తు కేవలం అనుష్ఠాన్ కోసం ఉంది. అందులో వివిధ రకాల యోగాలు, అనుష్టానాలు జరుగుతాయి అని ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మిశ్రా తెలిపారు. యోధ్య రామాలయంలో ప్రాణప్రతిష్ఠకు ఈనెల 22వ తేదీ మధ్యాహ్నం 12.30 గంటలకు శుభముహూర్తం నిశ్చయమైందని మిశ్రా చెప్పారు. ప్రార్థనలు, ప్రతిష్ఠాపనకు ముందు జరిగే కార్యక్రమాలకు ఇప్పటికే మొదలయ్యాయని, రామ్‌లల్లా విగ్రహాన్ని గురువారం ఉదయం గర్భగుడిలోకి తీసుకురానున్నట్టు తెలిపారు. ముహూర్తం సమయానికి ప్రాణప్రతిష్ట జరుగుతుందని చెప్పారు. గర్భగుడిలో ప్రతిష్ఠించడానికి మైసూరుకు చెందిన శిల్పి అరుణ్ యోగిరాజ్ చెక్కిన నల్లరాతి రామ్‌లల్లా విగ్రహం ఎంపికైంది. మంగళవారంనాడు ప్రారంభమైన రామ్‌లల్లా ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఏడురోజుల పాటు జరుగుతాయి. వేలాది మంది వీఐపీ అతిథులకు రామ్ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆహ్వానాలు అందజేసింది. కార్యక్రమానికి హాజరయ్యే వారికి ఆహ్వానాలు, గిఫ్టులు ఇచ్చేందుకు ట్రస్టు తగిన ఏర్పాట్లు చేస్తోంది. అతిథులకు మోతీచూర్ లడ్డూలు ప్రసాదంగా పంపిణీ చేయనుంది. దేశవ్యాప్తంగా 11,000 మందికి పైగా అతిథులకు ట్రస్టు ఆహ్వానాలు పంపింది.

# పవన్ కళ్యాణ్‌తో షర్మిల భేటీ

కుమారుడి పెళ్లిపత్రిక ఇచ్చి

## ఆహ్వానం

హైదరాబాద్, అక్షిత బ్యూరో :

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అటు రాజకీయ, ఇటు వ్యక్తిగత కార్యక్రమాలతో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో వైఎస్ షర్మిల కలిశారు. త్వరలో జరగనున్న తన కుమారుడు వైఎస్ రాజా రెడ్డి వివాహానికి జనసేనానిని ఆమె ఆహ్వానించారు. కుమారుడు రాజారెడ్డి వివాహ ఆహ్వాన పత్రికను పవన్ కళ్యాణ్ కు అందించారు. ఈ సందర్భంగా పలు విషయాలపై షర్మిల, పవన్ కొంతసేపు చర్చించారు. షర్మిల తనయుడు రాజా రెడ్డికి అట్లూరి ప్రియతో ఈనెల 18న నిశ్చితార్థం జరగనుంది. ఫిబ్రవరి 17న వివాహానికి ముహూర్తం నిశ్చయించారు. ఇటీవల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల నియమితుల య్యారు. గత కొన్ని రోజుల నుంచి షర్మిల పలువురు రాజకీయ, ఇతర ప్రముఖులతో వరుస భేటీ అవుతున్నారు. తన కుమారుడు రాజారెడ్డి వివాహానికి ఆహ్వానాలు అందిస్తున్నారు. మొదట తాడేపల్లికి వెళ్లిన షర్మిల సోదరుడు వైఎస్ జగన్ కు వెడ్డింగ్ కార్డు ఇచ్చి పెళ్లికి ఆహ్వానించారు. అనంతరం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఇతర రాష్ట్ర మంత్రులు, టీడీపీ అధినేత చంద్రబాబును కలిసి తమ ఇంట్లో జరగనున్న శుభకార్యానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఆహ్వానిస్తున్నారు. తాజాగా హైదరాబాద్ లో జనసేనాని పవన్ కళ్యాణ్ నివాసానికి వెళ్లిన ఆమె పవన్ కుటుంబసభ్యులను రాజారెడ్డి పెళ్లికి రావాలని ఆహ్వానించారు.

# లోక్‌సభలో బిఆర్ఎస్ గెలవాల్సిందే: హరీష్ రావు

ఢిల్లీలో ఎవరు అధికారంలో ఉన్నా తెలంగాణ గొంతుకను వినిపించేది కేవలం బీఆర్ఎస్ పార్టీ అని మాజీ మంత్రి, సీనియర్ నేత హరీశ్ రావు అన్నారు. నాగర్ కర్నూల్‌లో పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో ఆయన బుధవారం మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి అయ్యాక కిషన్ రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిస్తేనే హామీలు అమలవుతాయని అన్నారు. రాష్ట్రానికి ఏది రావాలన్నా బీఆర్ఎస్ ఒత్తిడితోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని.. పార్టీ వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు.



# ప్రతాప్ సింగారంలో పారిశుద్ధ్యం పడకేసింది



**అక్షితన్యూస్ ఘట్కేసర్ బుధవారం 17**

ఘట్కేసర్ మండల్ ప్రతాపసింగారంలో రోడ్డు పక్కనే చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి ప్రతాప్ సింగారం గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణ మందకొడిగా సాగుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. తడి, పొడి చెత్తను రోడ్లపక్కన పారేయడంతో కోతులు, కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. ఆ ప్రాంతమంతా దుర్గంధం వెదజల్లుతుండటంతో వాహనదారులు, బాటసారులు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన అవసరమొస్తుంది.

# జిల్లా రవాణా శాఖ అధికారి గా మహ్మద్ గౌస్ పాషా భాద్యతలు స్వీకరణ

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి గా మహ్మద్ గౌస్ పాషా మంగళవారం భాద్యతలు స్వీకరించారు. జిల్లా రవాణా శాఖ అధికారి మహ్మద్ గౌస్పాషా బుధవారం నూతన కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.అనంతరం ఫిబ్రవరి 14 వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రత మాసోత్సవాల గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎక్కువ జనసమూహం ఉండే ప్రదేశాలలో కళాశాలల వద్ద ప్రదర్శించే విధంగా చూడాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు.మోటారు వెహికిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ సిబ్బంది తదితరులు వారి వెంట పాల్గొన్నారు.

# మరి కొన్ని రోజుల్లో సర్పంచుల పదవీకాలం ముగింపు... గ్రామాలలో ప్రత్యేక అధికారులు

**అక్షితన్యూస్ ఘట్కేసర్ బుధవారం 17**

సర్పంచుల పదవీకాలం మరో 15 రోజుల్లో ముగియనుండగా ప్రత్యేక అధికారులు గ్రామ పాలనను పర్యవేక్షించనున్నారు. మండల పరిషత్ సూపరింటెండెంట్, జూనియర్ ఇంజినీర్లు, వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు, వైద్యాధికారులను ఎంపిక చేస్తారు. మేజర్ పంచాయతీలకు గెజిటెడ్ స్థాయి అధికారులను నియమించేందుకు ఇప్పటికే జిల్లా పంచాయతీ కార్యాలయం అధికారుల జాబితాలను పాలనాధికారికి సమర్పించేందుకు సిద్ధం చేసింది గ్రామపంచాయతీ అధికారుల పాలన ఎలా ఉంటుందో మరికొద్ది రోజులు వేచి చూడవలసిందే




# సుధా కోపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ సేవలు విస్తృతం

**ఖాతాదారులకు అన్ని బ్యాంకుల కన్నా సుధా బ్యాంకు నుండి మెరుగైన సేవలు**

**వాణిజ్య ,వ్యాపార, వ్యవసాయ, ఉపాధి రంగాలకు బ్యాంకు నుండి రుణాలు**

**రిజర్వ్ బ్యాంకు ,రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు ఉన్న ఏకైక బ్యాంకు సుధా బ్యాంకు.. చైర్మన్ మీలా మహదేవ్, ఎండి పెద్దిరెడ్డి గణేష్**

**కోదాడ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఘనంగా సుధా బ్యాంక్ ఖాతాదారుల ఆత్మీయ సమ్మేళనం**






**కోదాడ అక్షిత ప్రతినిధి**

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే సుధాకర్ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ లక్ష్యమని బ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్ బ్యాంకు ఎండి పెద్దిరెడ్డి గణేష్ లు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్ లో సుధా కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖాతాదారుల ఆత్మీయ సమ్మేళనంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా శాఖలు కలిగి గత 24 సంవత్సరాలుగా అన్ని బ్యాంకుల కంటే దీటుగా ఖాతాదారులకు సేవలందిస్తున్న బ్యాంకు సుధా బ్యాంక్ అన్నారు. వ్యాపార వాణిజ్య రంగాలకే కాకుండా వ్యవసాయ ఉపాధి రంగాలకు కుటీర పరిశ్రమలకు తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తున్నామన్నారు. రిజర్వ్ బ్యాంకు తోపాటు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు ఉన్న ఏకైక బ్యాంకు సుధా కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ అన్నారు. రాబోయే రోజుల్లో బ్యాంకు ద్వారా ఖాతాదారులకు మరిన్ని సేవలు అందుబాటులోకి తెస్తామన్నారు. ఖాతాదారుల సంక్షేమమే తమ లక్ష్యం అన్నారు ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ వైస్ చైర్మన్ పొనుగోటి నిర్మల డైరెక్టర్లు కక్కిరేణి చంద్రశేఖర్ సభ్యులు ఇరుకుల్లా చెన్నకేశవరావు వెంపటి వెంకటరమణ స్వామి వెంకటేశ్వర్లు ,కీతా వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు రావెళ్ల సీతారామయ్య బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవ బత్తిని నాగార్జున, న్యాయ వాది,అక్కిరాజు యశ్వంత్ పబ్బ గీత కోట కొమ్ముల భాగ్యలక్ష్మి , కోదాడ బ్రాంచ్ మేనేజం పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన నెల్లూరి వీరభద్రం

**-కండువా కప్పి స్వాగతం పలికిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**- పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని సూచించిన మంత్రి**

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం గట్టుసింగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నెల్లూరి వీరభద్రం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా రాష్ట్ర రెవెన్యూ హౌజింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కండువా కప్పి స్వాగతం పలికారు. బుధవారం కూసుమంచి మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గట్టుసింగారం గ్రామం రాగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ నాయకురాలు వెల్లంపల్లి కాంతమ్మ నివాసం కు మంత్రి వెళ్ళగా కాంతమ్మ నెల్లూరి వీరభద్రం కుటుంబం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నెల్లూరి వీరభద్రం ఆయన కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావడం కోసం కార్యకర్తలు కష్టపడి పనిచేశారని భారీ మెజారిటీతో విజయం వచ్చే విధంగా కృషి చేశారని అన్నారు. మీరీచ్చిన ఈ గౌరవం ఎన్నడూ మరువలేనిదని అన్నారు.మీ కృషికి ఫలితం దక్కే విధంగా మేము పనిచేస్తామని, ప్రజారంజకంగా పరిపాలన అందిస్తామన్నారు. గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని హామినిచ్చారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో కాంగ్రెస్ ను గెలిపించాల్సిన అవసరం మనందరిపై ఉంటుందన్నారు. అందుకే గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని కోరారు. పాత, కొత్త పార్టీ నాయకులందరిని గౌరవిస్తామని, కష్టానికి తగిన ప్రతిఫలం కాంగ్రెస్ అందిస్తుందని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరరావు చరణ్ రెడ్డి జొన్నలగడ్డ రవికుమార్ పెంద్ర అంజయ్య బజ్జూరి వెంకట్ రెడ్డి జూకూరి గోపాల్ సుధాకర్ రెడ్డి వడ్తియా సెట్రామ్ నాయక్ సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మునుగంటి రాములు, గట్టుసింగారం సర్పంచ్ నెల్లూరి ఖాదర్ బాబు ఆలేటి రాంబాబు కాంతారావు గుడిపల్లి రాధాకృష్ణ వీరారెడ్డి చాట్ల సత్యనారాయణ సుధాకర్ హనుమారెడ్డి పాపారావు ఉమా రెడ్డిబోయిన రమణ నాగిరెడ్డి పాషా, హాజరైయ్యారు.

# అక్షిత క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎం.విఠల్.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

అక్షిత దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం అక్షిత రిపోర్టర్ రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించిన ఎం.విఠల్. ఈ సందర్భంగా ఏం.విఠల్ మాట్లాడుతూ పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయంగా పనిచేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు టి.నర్సింలు టైల్స్ శ్రీనివాస్,పరమేష్ గౌడ్, కాలనీవాసులు వెంకటయ్య, వెంకటేష్, శ్రీనివాస్,చారి, తదితరులు పాల్గొన్నారు.